ప్రజాశక్తి
బుధవారం 3 డిసెంబర్ 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న చుండూరి రంగారావు

ఏ పంట సాగు చేయాలో

ప్రభుత్వం ప్రకటించాలి..

- రైతులకు లాభాలు తెచ్చే పంటలేవో ప్రభుత్వం స్పష్టం చేయాలి..
- గిట్టుబాటు ధరలపై డబుల్ ఇంజిన్ సర్కార్ వైఫల్యం
- సంయుక్త కిసాన్ మోర్చా నేతల విమర్శ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రైతులు ఏఏ పంటలు సాగుచేస్తే గిట్టుబాటు అవుతుందో, ఏ పంటకు ఎటువంటి గిట్టుబాటు ధర కల్పిస్తుందో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం మల్లయ్య లింగం భవనంలో జరిగిన మీడియా సమావేశంలో నాయకులు రైతాంగంపై డబుల్ ఇంజిన్ సర్కార్ చూపుతున్న నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండించారు. జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో రైతాంగం పండించిన ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లభించక అయోమయ స్థితిలో పడిపోయిందన్నారు. ఏ పంట వేస్తే గిట్టుబాటు వస్తుందో, ధరలు ఎలా నిర్ణయిస్తారో ఏ ప్రభుత్వానికీ స్పష్టత లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస తుఫాన్లతో మిరప రైతులకు ఎకరాకు లక్షల్లో నష్టం వచ్చినా, ప్రభుత్వం ఎకరాకు పది వేల రూపాయల 'ఫలహారం చందంగా' ప్రకటించడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు. అమెరికాతో ఒప్పందాల పేరుతో దేశీయ మార్కెట్‌ను విదేశీ కంపెనీలకు అప్పగించడం దారుణమని, జన్యు మార్పిడి మొక్కజొన్న, సోయాబీన్ వంటి దిగుమతులు వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నట్లు దుయ్యబట్టారు. దిగుమతుల కారణంగా దేశంలో మొక్కజొన్న ధర క్వింటాకు రూ.2400 నుండి రూ.1600కి పడిపోయిందని ఆందోళన ▶ 3లో

'వెలిగొండ'..

6 నెలల్లో పూర్తవుతుందా.?



- రెండో సొరంగంలో మొదలైన లైనింగ్ పనులు
- మొదటి సొరంగంలోనూ బిల్లుల కోసం కొంత పెండింగ్
- జరగాల్సినవి ముంపు గ్రామాల తరలింపు.. కాలువ గండ్లకు మరమ్మతులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వచ్చే సీజన్‌కు వెలిగొండ నీళ్లిస్తామని సిఎం చంద్రబాబు ఇటీవల దర్శిలో జరిగిన రైతులతో ముఖాముఖి కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ప్రకటించారు. మొన్న కనిగిరి నియోజకవర్గంలో జరిగిన పారిశ్రామికవాడ శంకుస్థాపన కార్యక్రమంలోనూ ప్రముఖంగానే చెప్పారు. పశ్చిమ ప్రాంత ప్రజల కలల సాకారం మార్కాపురం జిల్లా ఏర్పాటైంది. వచ్చే ఏడాది ఆరంభం నుంచే మార్కాపురం జిల్లాలో కొత్త పాలన మొదలయ్యే అవకాశాలు కూడా కనిపిస్తున్నాయి. అదే సమయంలో వచ్చే జూన్ నాటికి వెలిగొండను పూర్తి చేసి నీళ్లివ్వాలనే లక్ష్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెట్టుకుంది.

వెలిగొండ ప్రాజెక్టుపై ఆశించిన స్థాయిలో శ్రద్ధ పెట్టనందునే గతంలో వైసిపి ప్రభుత్వం కూడా దీన్ని పూర్తి చేయలేకపోయింది. రాష్ట్రం విడిపోయాక ఐదేళ్లపాలించిన తెలుగుదేశం ప్రభుత్వం కూడా అదే ధోరణి అవలంబించింది. ఫలితంగా వెలిగొండకు శంకుస్థాపన చేశాక మూడు దశాబ్దాలు గడిచింది. ఇంకా ప్రాజెక్టు పనులు మిగిలే ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి వాస్తవంగా ఈ ప్రాజెక్టు నుంచి రైతులకు నీళ్లిచ్చే అవకాశం వచ్చింది. దీన్ని సద్వినియోగం చేసుకుంటుందా? లేక మళ్లీ వాయిదాలతో సరిపెడుతుందా? అనేది చూడాలి. ఇది ప్రభుత్వం పనితీరుకు సవాలుగా కూడా మారనుంది. ఇక సిఎం చంద్రబాబు హామీ ఏ మేరకు నెరవేరుతుందనే దాన్ని ఆలోచిస్తే పనులను పరిశీలించాల్సి ఉంది. ప్రస్తుతం తుఫాను వల్ల సొరంగాల్లోకి నీళ్లుపోయి కొద్దిరోజులు పనులు ఆగిపోయాయి. వాస్తవానికి ఏడాదిగా పనుల్లోనే వేగం లేదు. ఎందుకంటే ప్రాజెక్టు పనులు చివరిదశకు చేరాయి. ఐదేళ్లలో ఎప్పుడైనా పూర్తిచేసి నీళ్లివ్వచ్చనే భావన పాలకపక్షంలో ఉంది. అందుకే తొలి ఏడాది పనులపై శ్రద్ధ పెట్టలేదు. మంత్రులు ఆ ప్రాంతాన్ని సందర్శించి ఏడాదిలో పూర్తిచేస్తామన్న హామీ కూడా నెరవేరలేదు. కారణం నిధులు కేటాయించలేదు. ఇప్పుడు సిఎం చంద్రబాబు ఇచ్చిన గడువు తరుముతోంది. రైతులకు నీళ్లిస్తామన్న హామీ ఈ ఏడాదైనా నెరవేర్చాల్సి ఉంది. లేకుంటే రైతుల్లోనూ నమ్మకం సడలుతుంది. ఇరిగేషన్ మంత్రి ఇటీవల రెండుసార్లు సందర్శించారు. తుఫాను వల్ల సొరంగాల్లో చేరిన నీటిని ▶ 2లో

లేబర్ కోడ్స్ ఉపసంహరించే వరకు

ఉద్యమం చేపట్టాలి..



మాట్లాడుతున్న సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

- పాలకుల విధానాలకు వ్యతిరేకంగా మరో ఐక్యపోరాటం అవసరం
- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టేందుకు రూపొందించిన లేబర్ కోడ్లు ఉపసంహరించే వరకు ఉద్యమం చేపట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు నగరంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. దశాబ్దాల కాలం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు స్థానే మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లు అమలు పేరున 40 కోట్ల మంది కార్మికుల నుదుటిపై మరణ శాసనం లిఖించారని ధ్వజమెత్తారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నోటిపై చేసిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల హక్కులను పూర్తిగా హరించేలా రూపొందించడం వల్ల కార్మికవర్గం కార్పొరేట్లకు బానిసలుగా మార్చే చర్యగా ధ్వజమెత్తారు. ట్రేడ్ యూనియన్లకు సమాచారం ఇవ్వకుండానే, సంప్రదింపులు జరపకుండానే కోడ్లను అమలు చేయడం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని రమాదేవి మండిపడ్డారు. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అమలు వల్ల 300 మంది వరకు ఉద్యోగులు ఉన్న సంస్థలు, కార్మికులను ప్రభుత్వ అనుమతి లేకుండానే తొలగించే స్వేచ్ఛ పొందుతాయని, ఈ కారణంగా కంపెనీల్లో పని చేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కొరవడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ చర్యల కారణంగా వేలాది మంది ఉద్యోగులు ప్రమాదంలో పడతారని పేర్కొన్నారు. దీంతో పాటు సమ్మె హక్కులను అడ్డుకునే విధంగా 14 రోజుల నోటీసు వ్యవధిని 60 రోజులకు పెంచడం, యూనియన్ గుర్తింపు కోసం 51 శాతం సభ్యత్వం షరతు విధించడం కార్మిక ఉద్యమాలను బలహీనపరచే యత్నమని తెలిపారు. ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. కాగా వేతన కోడ్ అమలుతో బేసిక్ వేతనం పెరుగుతుందని నమ్మించే యత్నం చేస్తున్నప్పటికీ పిఎఫ్, గ్రాట్యుటీ వంటి కోతలు విధించడంతో కార్మికులకు చేతికి అందే వేతనం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. రోజుకు 12 గంటల పని దినానికి మార్గం సుగమం చేయడం వంటి చర్యల వల్ల కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టడంతో పాటు కార్మికుల ఆరోగ్యం, వ్యక్తిగత జీవితం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గిగ్, కాంట్రాక్ట్ కార్మికులను గుర్తించి నప్పటికీ వారికి లభించాల్సిన హక్కులు, సౌకర్యాలు ఏవన్నది చట్టంలో స్పష్టంగా చెప్పక పోవడం కార్మిక భవిష్యత్తును అనిశ్చితిలోకి నెట్టిందని రమాదేవి ఆరోపించారు. పెట్టుబడిదారులకు వసతులు ▶ 2లో




వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రాజాబాబు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

కలెక్టర్ రాజాబాబు 8లో

డ్రైవర్‌పై కోపంతో

స్కూల్ బస్సు తగలబెట్టాడు..



తగలబడుతున్న స్కూల్ బస్సు

- తీవ్రగాయాలపాలైన డ్రైవర్ నబీ..
- పాపినేనిపల్లిలో క్లీనర్ నిర్వాకం

ప్రజాశక్తి-అర్ధవీడు

డ్రైవర్‌పై కోపంతో క్లీనర్ స్కూల్ బస్సును తగలబెట్టిన ఘటన అర్ధవీడు మండలంలోని పాపినేనిపల్లి గ్రామం, ఎస్సీపాలెం సమీపాన మంగళవారం ఉదయం జరిగింది. ఈ ఘటనలో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. కంభంలోని ఆల్ఫా ప్రైవేటు స్కూల్‌కు చెందిన బస్సు నిత్యం అర్ధవీడు మండలం, పాపినేనిపల్లి నుంచి చిన్నారులను కంభంలోని స్కూల్ వద్దకు తీసుకెళ్లి.. మళ్లీ తీసుకొస్తుంది. ఎప్పటిగాలే మంగళవారం ఉదయం డ్రైవర్ నబీ, క్లీనర్ గోపాల్ పాపినేనిపల్లి గ్రామం, ఎస్సీపాలెం సమీపాన ఉన్న బస్సు వద్దకు ▶ 3లో

'వెలిగొండ'.. 6 నెలల్లో పూర్తవుతుందా.?

(మొదటిపేజీ తరువాయి)

బయటకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఆ పనులను పర్యవేక్షించారు. ఇప్పుడు రెండో సొరంగం పనులు మొదలుపెట్టారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేరకు లైనింగు పనులు చేయాల్సి ఉంది. కనీసం రెండేళ్ల సమయం పడుతుందని అంచనా. అయితే మొదటి సొరంగం పూర్తయినందున దీని ద్వారా నీళ్లివ్వాలనే ఆలోచన చేస్తున్నారు. దీనిలోనూ కొద్దిగా లైనింగు పనులు జరగాల్సి ఉంది. బిల్లుల కోసం కాంట్రాక్టర్లు ఆఖరులో 200 మీటర్లు వరకూ లైనింగు పనులు నిలిపేశారు. వీటిని పూర్తిచేసి రెండో సొరంగానికి వేసిన రంధ్రాన్ని కూడా పూడ్చేయాలి. 7 మీటర్ల ఈ సొరంగం నుంచి మొదటిదశ ఆయకట్టుకు నీరివ్వడానికి వీలుంది. అయితే ముంపు గ్రామాల పరిస్థితి ఏమిటన్నదీ ఆలోచించాలి. అక్కడ నుంచి గ్రామాలను బయటకు తరలించాలి. 7 వేల మందికి పైగా నిర్వాసితులు అక్కడ నివసిస్తున్నారు. 11 ముంపు గ్రామాలున్నాయి. అయితే కాలువ నుంచి నీళ్లు జారే దగ్గర ఉన్న మూడు గ్రామాలను తరలించాలని ఆలోచిస్తున్నారు. జూన్ నాటికి రైతులకు నీళ్లివ్వాలంటే తాత్కాలిక చర్యలపైనే ఆలోచిస్తున్నారు. కలనూతల, సుంకేశుల, గొట్టిపడియ గ్రామాలను తరలిస్తే 10 టిఎంసీల నీటిని రిజర్వాయర్‌లో నిల్వ చేయొచ్చని భావిస్తున్నారు. గతంలోనూ వైసిపి ప్రభుత్వం కూడా ఇదే ఆలోచన చేసింది. మూడు గ్రామాలను తరలించాలన్నా వారికి ప్యాకేజీలు ఇవ్వాలి. ఒక్కొక్కరికి రూ.12 లక్షలా 50 వేలు ప్రకటించారు. దీంతో పాటు ఇంటి స్థలం ఇవ్వనున్నారు. ప్యాకేజీ ఇస్తే గ్రామాలు ఖాళీ చేయడానికి అందరూ సిద్ధంగానే ఉన్నారు. ఇందుకోసం రూ.800 కోట్ల నిధులు కావాలి. ఈ నిధులు విడుదల చేయడంలోనే ఏడాదిన్నరగా జాప్యం జరుగుతోంది. రిజర్వాయర్‌లో కొంత నీటిని నింపినా మిగతా గ్రామాలకూ ముంపు సమస్య తప్పదు. ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేం. అక్కడ నుంచీ అందరినీ తరలిస్తేనే ప్రాణాలకు రక్షణ ఉంటుంది. లేకుంటే ముంపు సమస్యతో బిక్కుబిక్కులాడాలి. ఇక మరో కీలక పని విషయానికి కాలువ గండ్లు పూడ్చడం. సొరంగాల నుంచి రిజర్వాయర్‌కు నీటిని తెచ్చే ప్రధాన కాలువ అనేక చోట్ల దెబ్బతింది. నాలుగు చోట్ల పెద్ద గండ్లు పడ్డాయి. వాటికి మరమ్మతులు చేపట్టేందుకు టెండర్లు పిలిచారు. ఈ పనులు మొదలు కాలేదు. కాలువ తెగిపోకుండా పటిష్టం చేయాల్సి ఉంది. ఈ పనులు ఆరు నెలల్లో పూర్తి కావాల్సి ఉంది. ఇది అత్యంత ఆవశ్యం. ఇవన్నీ పూర్తయ్యాక శ్రీశైలం రిజర్వాయర్‌కు వరద రావాలి. సొరంగాలకు నీళ్లందే స్థాయిలో అక్కడ నీళ్లు నిల్వ ఉండాలి. ఈ ఏడాది పలుసార్లు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు విడుదల చేశారు. వాస్తవానికి పనులు పూర్తయితే ఈ ఏడాది నీళ్లు విడుదల చేయడానికి అవకాశం వచ్చింది. దీన్ని కోల్పోయాం. ఏదేమైనా వెలిగొండను పూర్తి చేయడం ఇప్పుడు ప్రభుత్వానికి సవాలుగానే మారింది.

ఉద్యమం చేపట్టాలి..

(మొదటిపేజీ తరువాయి)

కల్పించడమే కొత్త కోడ్ల ముఖ్య ఉద్దేశమని, పరిశ్రమలకు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో తెరచిన తలుపులు కార్మికులకు 'ఈజ్ ఆఫ్ లూజింగ్ జాబ్'గా మారబోతున్నాయని విమర్శలు చేశారు. కార్మికులు శతాబ్దాల పాటు పోరాడి సాధించిన చట్టాలను ఒక్కసారిగా రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ అహంకార పాలనకు ఉదాహరణగా పేర్కొన్నారు. కొత్త లేబర్ కోడ్లు కార్మికులను బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని, వామపక్ష పార్టీలు కార్మిక సంఘాలను చైతన్యపరిచి ఐక్య ఉద్యమం చేపట్టడం ద్వారా ఈ నోటిఫికేషన్‌ను వెనక్కి తీసుకునేలా ఒత్తిడి చేయాలన్నారు.

కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ పరిచే లక్ష్యంగా నిర్దేశించిన లేబర్ కోడ్లు రద్దు చేసే వరకు తిరుగుబాటు చేయాలని, దీనికి విశాల ఐక్యత సమకూర్చుకోవాలని చెప్పారు. ఆ దిశగా కార్మికులను కార్మిక వర్గాన్ని సంఘటితం చేయవలసిన అవసరం వామపక్ష పార్టీలపై ఉందన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు, కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, ఎస్‌డి హనీఫ్, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం రమేష్, డి సోమయ్య పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 462/2025

జింకల రామాంజనేయరెడ్డి .. వాది

యెదరి

ఆవుల ఉమా కోటేశ్వరరెడ్డి .. ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఆవుల ఉమా కోటేశ్వర రెడ్డి తండ్రి కోటా రెడ్డి,
హౌస్ నెం : 1-71, దద్దవాడ గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 03-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ03-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 03-12-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖర్ రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

CHANGE OF NAME

I, **HIMASAHEB DUDEKULA** (Old name), S/o **KHASIM** resident of Ambedkar bhavan, Sarmacollegrood, NGO home back side 2line, Ongole, Prakasam District, Pin Code - - 523001,Andhra Pradesh, India. I have Changed my name as **HIMAM SAHEB DUDEKULA** (New Name) S/o **KHASIM** Hereafter my name is known as **HIMAM SAHEB DUDEKULA** (New Name) S/o **KHASIM**

CHANGE OF NAME

I, **DILAWER KHAN** (Old name), S/o **RASUL KHAN** resident of 1-274-13-2, 7th line, Islampeta - 2, Ongole, Prakasam District, Pin Code - - 523001., Andhra Pradesh, India. I have Changed my name as **MOHAMMAD DILWAR KHAN** (New Name) S/o **RASUL KHAN** Hereafter my name is known as **MOHAMMAD DILWAR KHAN** S/o **RASUL KHAN** (New Name)

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 930/2025
in
O.S No : 464/2025

జింకల రామాంజనేయ రెడ్డి ..పిటిషనర్/వాది

యెదరి

ఆవుల ఉమా కోటేశ్వరరెడ్డి...రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్స్ చిరునామా

ఆవుల ఉమా కోటేశ్వర రెడ్డి తండ్రి కోటా రెడ్డి,
హౌస్ నెం : 1-71, దద్దవాడ గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 05-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ05-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీవకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 05-12-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్/ వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 934/2025
in
O.S No : 416/2025

యాలంపల్లి అలియాస్ వెల్లంపల్లి రామిరెడ్డి ..పిటిషనర్/వాది

యెదరి

ఆవుల ఉమా కోటేశ్వరరెడ్డి ..రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్స్ చిరునామా

ఆవుల ఉమా కోటేశ్వర రెడ్డి తండ్రి కోటా రెడ్డి,
హౌస్ నెం : 1-71, దద్దవాడ గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము05-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ05-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీవకీలు గారి ద్వారా గాని పైకోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 05-12-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్/వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 932/2025
in
O.S No : 465/2025

యాలంపల్లి అలియాస్ వెల్లంపల్లి రామిరెడ్డి ..పిటిషనర్ / వాది

యెదరి

ఆవుల ఉమా కోటేశ్వరరెడ్డి ...రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్స్ చిరునామా

ఆవుల ఉమా కోటేశ్వర రెడ్డి తండ్రి కోటారెడ్డి,
హౌస్ నెం : 1-71, దద్దవాడ గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 05-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ05-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయము గా కానీ, మీవకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీపరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 05-12-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్/వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A No : 928/2025
in
O.S No : 463/2025

జింకల రామాంజనేయరెడ్డి ..పిటిషనర్/వాది

యెదరి

ఆవుల ఉమా కోటేశ్వరరెడ్డి ..రెస్పాండెంట్/ప్రతివాది

రెస్పాండెంట్స్ చిరునామా

ఆవుల ఉమా కోటేశ్వర రెడ్డి తండ్రి కోటా రెడ్డి,
హౌస్ నెం : 1-71, దద్దవాడ గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్‌లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 05-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ05-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీవకీలు గారి ద్వారా గాని పైకోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించ బడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 05-12-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్/వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 461/2025

యాలంపల్లి అలియాస్ వెల్లంపల్లి రామిరెడ్డి ..వాది

యెదరి

ఆవుల ఉమా కోటేశ్వరరెడ్డి ..ప్రతివాది

To

ప్రతివాది చిరునామా

ఆవుల ఉమా కోటేశ్వర రెడ్డి తండ్రి కోటా రెడ్డి,
హౌస్ నెం : 1-71, దద్దవాడ గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 03-12-2025 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ03-12-2025 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ: 03-12-2025 ఇట్లు

కాకునూరి హిమశేఖర్ రెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:341/2022

1.మన్నం శ్రీనివాస్ (డైడ్) మరియు ఇద్దరు వగైరాలు ... వాదులు

వర్సెస్

కాటూరి విజయలక్ష్మి ...ప్రతివాది

To

కాటూరి విజయలక్ష్మి భర్త శ్రీనివాసులు,
R/o నిర్మల కాన్వెంట్ వెనుక, పొదిలి టౌన్,
పొదిలి మండలం ప్రకాశం జిల్లా.

దావా సమను ఆర్డర్ 5 రూల్ 1& 5

పై నెంబర్ వాదులు దావా ప్రాంసరీ నోటు పరిహారం రాబట్టే నిమిత్తం డిక్రీకోరి నీమీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది ఐన మీకు దావా సమును జారీ నిమిత్తము తేదీ :16-12-2025దినకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు కానీ మీ తరపు వకీలు ద్వారా కానీ పై వారి కోర్టులో ఉదయం 10:30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

తేది :02-12-2025

వాయిదా తేదీ : 16-12-2025 ఇట్లు

షేక్ షబ్బీర్, MBA, LLB,
వాదుల తరుపు న్యాయవాది,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ :9440250903.

IN THE HIGH COURT OF JUDICATURE AT AMARAVATI

Crl.R.C. No. 85 of 2025

BETWEEN

Chennupati Vijaya Kumari, W/o Srinivas, Age 42 years, R/o Ramachandra Mission Road, Brundavan Nagar, Ongole Town, Prakasam Dist .....Petitioner

AND

1. Eluri Devi, W/o Late Hari Prasad Rao, Age: 52 years, R/o Barundavan Nagar, Ongole Town, Prakasam District.
2. Eluri Goutham Chanakya, S/o. Late Hari Prasad Rao, Age: 30 years, R/o. Brundavan Nagar, Ongole Town, Prakasam District

......Respondents

Take notice that the above Revision case has been filed in the High Court of Andhra Pradesh at Amaravati, against order passed in CrL.M.P. No. 4764 of 2023 in C.C. NO 343 of 2019 dated 11.09.2024 on the file of Special Judicial Magistrate of I Class, Excise Court, Ongole, came up for hearing on 25.11.2025. You are the 3rd and 4th respondents in the above said Criminal Revision Case. The Hon'ble High Court of Andhra Pradesh, at Amravati, was pleased to order notice to you through paper publication returnable on 23-12-2025You please present on 23-12-2025 at 10:30 a.m. before the Hon'ble High Court of Andhra Pradesh at Amaravati, either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

BY ORDER OF THE COURT

Place: Amaravathi,
Date: 27-11-2025

Nuthalapati Krishna Murthy,
Counsel for Petitioner..

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

G.W.OP.No.20/2025

Between :

గనిపినేని అనంతలక్ష్మి .... పిటీషనరు

మరియు

1.మోదెపల్లి వరప్రసాద్ రావు మరియు వగైరా .... రెస్పాండెంట్స్

పై నెంబరు GWOP లోని పిటీషనర్, ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని తేది.27-06-2017న 2వ రెస్పాండెంట్ వారి కుమారుడు మరియు పిటీషనర్ యొక్క పెద్దకొడుకు అయినటువంటి గనిపినేని రామానాయుడు గారి మైనర్ కుమారుడు అయినటు వంటి గనిపినేని కార్తిక్ పేరున, దస్తావేజు నెం.2681/2017గా సెటిల్‌మెంట్ దస్తావేజు వ్రాసి, 1వ రెస్పాండెంట్‌ని గార్డియన్‌గా అపాయింట్ చేసినారు. ప్రస్తుతం 1వ రెస్పాండెంట్ వారు పెద్ద వయస్సు రీత్యా, అనారోగ్య పరిస్థితులు కారణంగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్థిని పరిరక్షించలేని స్థితిలో ఉండటం వలన, పై పిటీషనర్, 2వ రెస్పాండెంట్ మరియు మైనర్‌వార్డ్ అయిన G.కార్తిక్ తండ్రి గారు అయిన G.రామానాయుడు గారిని, దిగువ షెడ్యూలు ఆస్థికి గార్డియన్‌గా నియమించమని అనుమతి కోరుతూ కేసును పైకోర్టులో దాఖలు చేసి యున్నారు. అట్టి అనుమతి పై ఎవరికైన అభ్యంతరములు వున్న యెడల తేది.12-12-2025 ఉదయం 10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టులో మీరు స్వయముగా గాని లేదా మీ ఏజెంటు ద్వారా హాజరై పైన తెలిపిన కోర్టు నందు అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేనిచో కేసును తీర్మానించబడును.

SCHEDULE

All that the Property admeasuring 159.2/9 Sq.yards, situated at Door No.39-1-1/54, Ward No.5, Block No.17, T.S.No.1138/3, Kakatiyanagar, Dharavari kunta, East Kammapalem, Ongole, Prakasam District and bounded by :

North : 30' Feet Road
South : Ganapaneni Subramanyam's House
East : 30' Feet Road
West : K. Krishna Rao & Other's

Within the above boundaries an extent of 159.2/9 Sq.Yards of site and an RCC construction with Ground & Ist Floor in 1400 Sq. Feet with all easementary rights.

తేది.02-12-2025 ఇట్లు,

వేముల వెంకట పవన్‌కుమార్
అడ్వకేట్ ఒంగోలు,
జిల్లా కోర్టు ఎదురుగా, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.
సెల్ : **9885384348**

ప్రజాశక్తి
బుధవారం 3 డిసెంబర్ 2025

పెంచలయ్య హత్యను ఖండిస్తూ నిరసన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

నెల్లూరు పట్టణం వేదాయపాలెం సమీపంలో ఆర్‌డిటి కాలనీలో సిపిఎం నాయకుడు కళాకారుడు కామ్రేడ్ కె.పెంచలయ్య హత్యను ఖండిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పుగుండూరులో మంగళవారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడతూ గంజాయి, మద్యం వలన కలిగే నష్టాలను తన పాటల ద్వారా వివరిస్తూ ప్రజలను, యువతను చైతన్యం చేయడాన్ని ఒర్వలేని గంజాయి హంతక మఠాలు, వ్యాపారం చేస్తున్న మూఠా దారణంగా హత్యచేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఈ అఘాయిత్యానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సామాజిక సేవాకార్యకర్త టి.శామ్యూల్ మాట్లాడుతూ గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడి నేటి యువత చెడు మార్గం పడుతుందన్నారు. అటువంటి వారిని మంచి మార్గంలో నడిపించేందుకు పెంచలయ్య తన పాటల ద్వారా చైతన్యపరచడాన్ని సహించని గూండాలు హత్యచేయడం భాదాకరమైన విషయమన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను ప్రభుత్వమే అరికట్టాలని కోరారు. గుండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు జి.బసవపున్నయ్య, వెంకటేశ్వర్లు, ఏలీష, మాదాసు నాగేశ్వరరావు, యు.ఆంజనేయులు, సామాజిక సేవాకార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు

చీమకుర్తి : నెల్లూరులో గంజాయి మాఫియా చేతిలో హత్యకు గురైన కామ్రేడ్ పెంచలయ్యకు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. మంగళవారం రాత్రి మండలంలోని కె.వి.పాలెం, నిప్పట్లపాడు గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో కొవ్వొతులతో నివాళులర్పించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి పమిడి వెంకటరావు, సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ నెల్లూరు పట్టణం వేదయపాలెం ఆర్‌డిడి కాలనీలో సిపిఎం నాయకుడు, ప్రజా కళాకారుడు కే పెంచలయ్య హత్యను తీవ్రంగా ఖండించారు. అసాంఘిక గంజాయి గుండాల దాడిలో హత్యకు గురైన పెంచలయ్య మృతికి సంతాపం ప్రకటించారు. ప్రత్యేక పాల్పడిన గుండాలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బెజవాడ శ్రీనివాసరావు, నాయకులు కొల్లూరు వెంకటేశ్వర్లు, నల్లూరి కృష్ణయ్య, పమిడి రామారావు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పుత్తూరు సురేష్ పాల్గొన్నారు. నిప్పులపాడు లో సిఐటియు మండల కన్వీనర్ సేలం ఆదినారాయణ, సిఐటియు నాయకులు ముగ్గు శ్రీను, ప్రభుదాసు, ప్రసాదు, ఎం శ్రీను, దర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో పెంచలయ్యకు నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

నూరు శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

మూలగుంటపాడు పంచాయతీలో డీపీవో వెంకటేశ్వరరావు పర్యటన

ప్రజాశక్తి-శింగరాయకొండ

గ్రామపంచాయతీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అదేవిధంగా నూరు శాతం పన్ను వసూల్లో సిబ్బంది కీలకపాత్ర పోషించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నాడు శింగరాయకొండ మండలం మూలగుంటపాడు గ్రామపంచాయతీ కార్యాలయం పరిధిలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. పారిశుద్ధ్య కార్మికులు చెత్తను తరలిస్తున్న ప్రాంతాలను ఆయన పర్యటించారు. క్లాత్ మిత్రాలు తమకు కేటాయించిన ఇంటి నుంచి రోజువారి తడి చెత్త పొడి చెత్త ఎలా తీసుకొని పోతున్నారు. వేరు చేసే అంశంపై అక్కడ పరిశీలించి వారికి అవగాహన కల్పించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఎక్కడ చెత్త దెబ్బలు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సైడ్ కాలవలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలు రాకుండా ముందస్తుగా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమేష్‌బాబు, పంచాయతీ సిబ్బంది ఎం.రామయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



కార్మికులతో మాట్లాడుతున్న డీపీవో ఎం.వెంకటేశ్వరరావు

కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కావూరి వాసు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



కావూరి వాసు

బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా కావూరి వాసు నియమితులయ్యారు. కావూరి వాసు 'మనం – మన ఊరు' (మన ఈదుమూడి) సేవా సంస్థ ద్వారా వంద లాది మొక్కలను నాటి.. వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకున్నారు. వెయ్యి పండ్ల మొక్కలు కడియం నర్సరీ నుంచి తెప్పించి గ్రామస్తులకు పంపిణీ చేశారు. దాతల సహకారంతో రక్షిత మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేసి.. గ్రామస్తులకు ఎన్నో ఏళ్లుగా తాగునీటిని అందిస్తున్నారు. గ్రామంలో మూడు శ్మశానవాటికలను అభివృద్ధి చేశారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. సేవా సంస్థ ద్వారా నెలనెలా మెడికల్ క్యాంపులు నిర్వహించి.. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నారు. ఈయన సేవా కార్యక్రమాలను గుర్తించిన పార్టీ నాయకత్వం ఈయనను కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగా నియమించింది. తనపై నమ్మకంతో తనను ఈ పదవికి ఎంపిక చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు కావూరి వాసు కృతజ్ఞతలు తెలిపారు.



అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి స్వామి

వినతులు స్వీకరించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని తూర్పు నాయుడుపాలెంలో తన క్యాంపు కార్యాలయంలో మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కూటమి ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తుందని మంత్రి స్వామి తెలిపారు.

ఇళ్ల ముందే మురుగు..

డ్రైనేజీ కాలువలు లేక నిలిచిన వాననీరు
వర్షాకాలంలో ప్రబలుతున్న అంటు రోగాలు
మెట్లవారిపాలెంలో దళితుల ఇబ్బందులు

ప్రజాశక్తి-పీసీపల్లి

కనీసం సైడ్ కాలవలు లేక దళితులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడ దళితులు అందరూ కూలి పనులు చేసుకుంటూ జీవించేవారే. అందరికీ గేదెలు, మేకలు ఉన్నాయి. కానీ ఈ గ్రామాన్ని, కానీ దళితులను కానీ పట్టించుకున్న వారు లేరు. మండలంలోని మెట్లవారిపాలెంలో 20 కుటుంబాలతో దళిత కాలనీ ఉంది. ఆ కాలనీలో ఎలాంటి కనీస సౌకర్యాలు లేవు. వర్షాకాలం వస్తే ఇళ్ల ముందే గేదెలు కట్టేసుకోవటం, మేకలు ఉంచడం వలన అక్కడే మురుగునీరు చేరి వీరికి జబ్బులు కూడా వస్తున్నాయి. కనీసం గేదెలు శుభ్రం చేసిన నీరు కూడా బయటకు వెళ్లేందుకు అవకాశం లేదు. దిబ్బలు కూడా ఇళ్ల ముందే ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి సంవత్సరం వానాకాలం సీజన్లో వర్షాలకు పడిన నీరు అక్కడ నిల్వ వుండి దోమలకు ఆవాసాలు మారుతున్నాయి. ఈ సంవత్సరం కూడా ఎర్రగుంట్ల బాలయ్య, సియాద్రి శాలనీలకు డెంగీ జ్వరం వచ్చి, ఒక్కొక్కరు సుమారు రూ.5 వేలు ఖర్చు చేసుకున్నారు. సుమారు 30 సంవత్సరాల నాడు ఏర్పాటైన ఆ గ్రామానికి నేటికీ రోడ్డు సౌకర్యం కూడా లేదు. వర్షాకాలంలో రెండు అడుగుల లోతు మురుగునీటిలో ఆ కాలనీలకు వెళ్లాలి. ఈ మధ్యకాలంలో వాగులో నామమాత్రంగా కొంచెం మట్టి పోశారు. ఇంటిముందు దిబ్బలు వేసుకుంటారు. దెబ్బలు వేసుకునేందుకు కూడా ఖాళీ స్థలం లేకపోవడం, సైడ్ కాలు లేకపోవడం, ఎలాంటి కనీస సౌకర్యాలు లేక పోవడం వల్ల కాలనీ దళితుల ఇబ్బంది పడుతున్నారు.



ఇళ్ల ముందు నిలిచిన మురుగునీరు

ఏడుగుండ్లపాడు చెరువులో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-మద్దిపాడు

మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు చెరువులో ఒక వ్యక్తి మృతదేహంను స్థానికులు గుర్తించి మంగళవారం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై వెంకట సూర్య వివరాల ప్రకారం త్రోవగుంటకు చెందిన అన్నవరపు కిరణ్ స్థానిక మద్యం షాపులో సర్వర్‌గా పని చేస్తూ ఉంటాడు. మద్యానికి బానిసైన అతను ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయాడు. తదుపరి మంగళవారం ఉదయం ఏడుగుండ్లపాడు చెరువులో మగ వ్యక్తి మృతదేహం తేలియాడుతుందన్న స్థానికుల సమాచారంతో ఎస్సై వెంకట సూర్య ఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మృతిని భార్య బంధువులు అక్కడికి చేరుకొని మృతదేహం కిరణ్‌దే అని పోలీసులకు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం చేయించి మృతుని బంధువులకు అప్పగించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సూర్య తెలిపారు.

ఏ పంట సాగు చేయాలో ప్రభుత్వం ప్రకటించాలి

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేశారు.

రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రెండు సంవత్సరాలుగా కొనుగోలు చేయక మూడు లక్షల క్వింటాల సెనగలు కోల్డ్ స్టోరేజీల్లో మగ్గుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకాలు తగ్గించడంతో కాక్–2 సెనగ ధర రూ. 10,500 నుండి రూ. 5,500కి పడిపోయిందని, ఎకరాకు రూ.40 వేల నష్టం తప్పదన్నారు. మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తామని నమ్మించి మోసగించిందని విమర్శించారు.

రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ పొగాకు ధరలు కుప్పకూలి రైతులకు 30 శాతం నష్టం వాటిల్లినట్లు విశ్లేషించారు. ఈ ఏడాది ఉత్పత్తి పెరిగినప్పటికీ నాణ్యత పడిపోయి పొగాకు ధర కిలోకు రూ.276 నుండి రూ.220కి చేరిందన్నారు. పెట్టుబడులు, నారు ధరలు పెరగడంతో రైతులు సాగు కొనసాగించాలా.? వద్దా.? అని సందిగ్ధంలో ఉన్నారని పేర్కొన్నారు.

ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ జిల్లాలో రబీ సాగు లక్షా 43 వేల హెక్టార్లలో సాగు కావలసి ఉండగా కేవలం 28,600 హెక్టార్లలో మాత్రమే సాగు అయిన పరిస్థితులు ఏర్పడ్డట్టు ఆందోళన వ్యక్తం చేశారు. రైతన్న మీకోసం పేరుతో ప్రభుత్వాలు మళ్లీ వంచన చేసేందుకు సిద్ధమవుతున్నాయని దుయ్యబట్టారు. అఖిలభారత రైతుకూలి సంఘం జిల్లా నాయకులు సాగర్ మాట్లాడుతూ కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం, పంట రుణాలు నిరాకరించడం ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని ఆరోపించారు.

విప్లవ రైతుసంఘం నాయకుడు భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ జామాయిల్, సుబాబుల్ 2014లో మార్కెట్ కమిటీల ద్వారా కొనుగోలు చేయడం రైతులకు రక్షణగా నిలిచిందన్నారు. ఇప్పుడు మధ్యవర్తుల చేతుల్లో పడిన సుబాబుల్ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాత విధానాన్ని వెంటనే అమల్లోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.

స్కూల్ బస్సు తగలబెట్టాడు..

(మొదటిపేజీ తరువాయి)

వచ్చారు. వీరిద్దరి మధ్య గతంలోనే వివాదాలు ఉన్నాయి. బస్సు స్టార్టింగ్ సమస్య వచ్చింది. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య మాటలు వివాదానికి కారణమయ్యాయి. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన గోపాల్ డీజిల్‌ను బస్సుపైనా, డ్రైవర్ నబీపైనా చల్లి నిప్పంటించాడు. దీంతో బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. డ్రైవర్ నబీ ప్రాణభయంతో బస్సు నుంచి దూకేశాడు. అప్పటికే ఆయన వీపునకు మంటలు అంటుకొని తీవ్రంగా గాయపడ్డాడు. గ్రామస్తులు భయాందోళన చెంది.. నీళ్లతో మంటలు ఆర్పడానికి ప్రయత్నించినా.. మంటల తీవ్రత ఎక్కువగా ఉండటంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఎస్‌ఐ నాంచారయ్య, పోలీసు సిబ్బంది, స్థానికులు వెంటనే డ్రైవర్ నబీని అర్ధవీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించామని ఎస్సై నాంచారయ్య తెలిపారు. కేసు నమోదు చేసి.. గోపాల్‌ను విచారిస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

సిపిఎం నేత పెంచలయ్య హంతకులను శిక్షించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక అద్దేపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పి మనోజ్ కుమార్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ మాట్లాడారు. డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజా నాట్య మండలి కళాకారుడు, సిపిఎం యువజన నాయకుడు పెంచలయ్యను హత్య చేసిన గంజాయి ముఠాను కఠినంగా శిక్షించాలని కోరారు. అరెస్టు చేయడానికి వెళ్ళిన పోలీసులపై కూడా దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు కూడా గంజాయి, మాదక ద్రవ్యాలు విస్తరించాయని అన్నారు. మత్తు పదార్థాలపై గతంలో అనేక కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. గంజాయి మాఫియా పట్ల ప్రభుత్వం, పోలీసులు ఎక్కడ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసులు గంజాయి మాఫియాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సిపిఎం నేత పెంచలయ్య కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు అహరోను, వినోద్, ఆనంద్, రాజేష్, అఖిల్, వాసు, భాస్కర్ పాల్గొన్నారు.


అద్దేపల్లిలో సిపిఎం, ప్రజాసంఘాల కార్యకర్తలు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

చేనేత కార్మికుల మజూరీ పెంచాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

చేనేత కార్మికుల మజూరీ పెంచాలని ఏపి చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ చేనేత సహకార సంఘాల ప్రత్యేక అధికారి బి వెంకటేశ్వరరావును కోరారు. ఈ సందర్భంగా భట్టిప్రోలు వచ్చిన ఆయనను కలిసి మంగళగిరిలో చేనేత కార్మికులు, మాస్టర్ వీవర్లకు మధ్య 12 శాతం మజూరి పెంపుదల అంగీకారం కుదిరిన నేపథ్యంలో తమ ప్రాంతంలోని చేనేత కార్మికులకు కూడా మజూరీలు పెంచాలని కోరారు. గతంలో మంగళగిరిలో మజూరీలు పెంచిన తరువాత ఈ ప్రాంతంలో పెంచటం ఆనవాయితీగా ఉండేదని తెలిపారు. అలాగే గత రెండేళ్ల క్రితం అప్పటి పిఐసిగా ఉన్న కె ఉమామహేశ్వరరావు 10శాతం మజూరీలు పెంచినట్లు తెలిపారు. కావున పరిశీలించి మజూరీలు పెంచాలని, సహకార సంఘాలకు ఆప్కో నుంచి రావలసిన బకాయిల కోసం కృషి చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తాను సంఘం రికార్డులు పరిశీలించి చేనేత కార్మికులకు న్యాయం చేస్తానని ప్రత్యేక అధికారి డి వెంకటేశ్వరరావు హామీనిచ్చారు.


వినతి పత్రం అందజేస్తున్న సత్యనారాయణ

బిపిఎస్‌పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - బాపట్ల

భవన యజమానులకు బిపిఎస్ 2025పై అవగాహన కల్పించాలని టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ గుంటూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ పి మధుకుమార్ అన్నారు. బిపిఎస్ 2025 స్కీంపై బాపట్ల, రేపల్లె, చీరాల, అద్దంకి పురపాలక సంఘాల పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, లైసెన్స్‌డు టెక్నికల్ పర్సన్లు, లైసెన్స్‌డు ఇంజనీర్లకు మునిసిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. జిఒ 225 ప్రకారం 1985 జనవరి 1 నుండి 2025 మార్చి 31 మధ్య నిర్మించిన అనధికార భవనాలు బిపిఎస్‌లో క్రమబద్ధీకరించు కోవచ్చని అన్నారు. పట్టణ ప్రణాళికా సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి అనధికార నిర్మాణాలు గుర్తించాలని చెప్పారు. బిపిఎస్ 2025 ప్రకారం క్రమబద్ధీకరించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నివాస, వాణిజ్య, సంస్థాగత, పారిశ్రామిక భవనాలకు వేర్వేరుగా రుసుం చెల్లించి తమ నిర్మాణాలు చట్టబద్ధం చేసుకోవచ్చని తెలిపారు. 1997కు ముందు నిర్మించిన భవనాలకు అపరాధ రుసుంలో 25శాతం రాయితీ ఇస్తున్నట్లు తెలిపారు. మురికివాడల్లో ఇళ్లకు రుసుంలో 50శాతం తగ్గింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చని తెలిపారు. అనధికార నిర్మాణాలు సక్రమం చేసుకోవడానికి ప్రభుత్వం అందించిన చివరి అవకాశమని తెలిపారు. సదస్సులో కమిషనర్ రఘునాధరెడ్డి, బావుడా ప్లానింగ్ అధికారి పి శోభన్ బాబు, గుంటూరు టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ జె పూర్ణచంద్రారెడ్డి, బాపట్ల ఎస్ మల్లిఖార్జునరావు, చీరాల, అద్దంకి, రేపల్లె ప్లానింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గుంటూరు ఆర్‌డిడి మధు కుమార్

ప్రభుత్వ తీరుకు నిరసనగా వైసీపీ శవయాత్ర

ప్రజాశక్తి - భట్టిప్రోలు

వరి రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు మండిపడ్డారు. మండలంలోని పల్లికోనలో ఐదు శవ పాడెలు ఏర్పాటు చేసి ధాన్యం బస్తాలు పెట్టి రైతులతో కలిసి వీధుల్లో శవయాత్ర మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారుల వ్యవస్థను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యమైందని అన్నారు. వరి రైతులకు సకాలంలో యూరియా అందించటంలో విఫలమైనట్లు ఆరోపించారు. రైతులకు అందుబాటులో హార్వెస్ట్ మిషన్లు తీసుకురావటంలోను ప్రభుత్వం ఘోరంగా వైఫల్యమైందని అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో రైతులకు టార్పలిన్ పట్టాలు అందించలేని స్థితిలో చంద్రబాబు పాలన ఉందని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి రైతులకు ఉపయోగపడే ఆర్బీకే ఏర్పాటు చేసి తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసినట్లు గుర్తు చేశారు. రైతుల పంటకు భీమా చేయకుండా రైతులను దగా చేస్తున్నారని మండిపడ్డారు.


శవ యాత్రలో పాల్గొన్న వైసీపీ నాయకులు కార్యకర్తలు


మంత్రి గొట్టిపాటి రవితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండయ్య

మంత్రి గొట్టిపాటితో ఎమ్మెల్యే కొండయ్య భేటీ

ప్రజాశక్తి - చీరాల

మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో శాసన సభ్యులు ఎంఎం కొండయ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు, విద్యుత్ సరఫరాలో చోటుచేసుకుంటున్న అంతరాయాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్యలు, లో వోల్టేజితో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన మంత్రి సమస్యలు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని ఎంఎల్ఎ తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందేలా తగిన సూచనలు ఇస్తానని పేర్కొన్నట్లు తెలిపారు.


విజయ్ బాబుకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ఎఎంసి మాజీ ఛైర్మన్ జొన్నలగడ్డ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - వేమూరు

ఎఎంసి మాజీ ఛైర్మన్, తెలుగుదేశం బాపట్ల పార్లమెంటు అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక ఎన్టీఆర్ పుర వేదిక వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్‌చేసి విజయ బాబు జన్మదిన వేడుకలు ఉత్సాహంగా జరుపుకు న్నారు. విజయబాబు పార్టీకి, ప్రజలకు అందిస్తున్న సేవలు కొనియాడారు. ఎఎంసి ఛైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, నాయకులు తూనుగుంట్ల సాయి బాబా, వేమూరు పిఎసిఎస్ ఛైర్‌పర్సన్ ఊస రాజేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఒ గంగాధరరావు

పాఠశాల నిర్వహణ పట్ల సంతృప్తి

ప్రజాశక్తి - బల్లికురవ

మండల కేంద్రమైన బల్లికురవలోని ప్రాథమిక పాఠశాలను చీరాల ఉపవిద్యా శాఖ అధికారి డి గంగాధరరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, టిపిఎఆర్ఎల్ కార్యక్రమం వివరాలు పరిశీలించారు. విద్యార్థుల పని పుస్తకాలు, అసైన్మెంట్ పుస్తకాలు, హోలిస్టిక్ కార్డులు పరిశీలించారు. విద్యార్థుల స్థాయిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలు బోధించాలని సూచించారు. బోధనా పద్ధతులు పాటించాలని చెప్పారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ పెట్టాలని చెప్పారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యత పాటించాలని చెప్పారు. విద్యార్థుల అకాడమిక్ స్టాండర్డ్స్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంఇఒ కె రమేష్ బాబు ఉన్నారు.


ధాన్యం కొనుగోలు పరిశీలిస్తున్న జెసి భావన

ధాన్యం కొనుగోళ్లు పరిశీలన

ప్రజాశక్తి - నగరం

మండలంలోని పూడివాడలో రైతు సేవ కేంద్రం, రైస్ మిల్లును జాయింట్ కలెక్టర్ ఎంఎస్ భావన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో ధాన్యం కొనుగోలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు చేయడంలో రైతులకు ఏటువంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు ప్రక్రియ ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎన్ రామలక్ష్మీ, తహశీల్దారు జి నాంచారయ్య, ఎఒ వి రమేష్ బాబు, డిప్యూటీ తహశీల్దారు ఎన్ సత్యనారాయణ పాల్గొన్నారు.


విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండల కేంద్రమైన భట్టిప్రోలులోని టిఎం రావు ఉన్నత పాఠశాల్లో నిర్వహిస్తున్న బిసి బాలుర వసతి గృహంలో స్థానిక పిహెచ్‌సి వైద్యులు ఉచిత వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. విద్యార్థులకు శరీరంపై అక్కడక్కడ మచ్చలు వస్తున్నట్లు గుర్తించటంతో వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులు అందజేసినట్లు వార్డెన్ డేవిడ్ రాజ్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.


ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న సప్టా

పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మార్టూరు నుండి కొణిదెన మీదుగా బల్లికురవ వెళ్లే రోడ్డులో రాజుపాలెం శాంతి నగర్ కాలనీ సమీపంలో చప్టా వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రమాదకరంగా భారీ గుంతలు ఏర్పడ్డాయి. పలువురు ద్విచక్ర వాహనదారులు గుంతలు గమనించక అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు ఆ వైపే చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చప్టాకు ఇరువైపులా గండిని పూడ్చాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

కొనకనమిట్ల హాస్టల్ సంక్షేమాధికారి సస్పెన్షన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన కొనకనమిట్ల సోషల్ వెల్ఫేర్ హాస్టల్ అధికారి ఎం.శివశంకర్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆ మేరకు మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు సస్పెండ్ ఉత్తర్వులు ఇచ్చినట్లు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ యన్.లక్ష్మానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం విద్యార్థులకు అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందకపోవడంతో పలువురు విద్యార్థులు ఆకలితో అలమటించి చివరకు ఇళ్లకు వెళ్లిన ఘటన జిల్లాలో కలకలం రేపింది. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ ఆదేశాలతో విచారణ జరిపించగా, వసతిగహంలో పర్యవేక్షణ పూర్తిగా లోపించిందని, విద్యార్థుల భోజన ఏర్పాట్లలో తీవ్ర నిర్లక్ష్యం చోటు చేసుకుందని నివేదికలో స్పష్టం అయ్యింది. దీంతో సంబంధిత వసతి గహ సంక్షేమాధికారి కామాటి లక్ష్మీదేవిపై సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు లక్ష్మా నాయక్ తెలిపారు. జిల్లాలోని అన్ని సహాయ సంక్షేమాధికారులు, వసతి గహ సంక్షేమాధికారులు, నాల్గవ తరగతి సిబ్బంది విద్యార్థుల సంక్షేమం, భోజన వసతులు, పరిశుభ్రత, రోజువారీ పర్యవేక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విధులను అత్యున్నత బాధ్యతతో నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

ఉద్యానవన పంటల అభివృద్ధిపై మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానవన పంటల సమగ్ర అభివద్ధికి మిడ్ పథకంలో ప్రాజెక్టు ప్రతిపాదనలు, కేటాయించిన నిధులు, లబ్ధిదారులు, అభివద్ధి చర్యలపై ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ మంత్రి రామనాథ్ ఠాకూర్ సమాధానమిస్తూ 2025-26లో ఆంధ్రప్రదేశ్ నుండి ఉద్యానవన పంటల సమగ్ర అభివద్ధికి మిథ్ పథకంలో వచ్చిన 71 ప్రాజెక్టు ప్రతిపాదనలు ఆమోదించామన్నారు. దేశం మొత్తంలో గత ఇదు సంవత్సరాలలో 2021-22లో 13,914 యూనిట్లు, 2022-23లో 14,092 యూనిట్లు, 2023-24 లో 10,799 యూనిట్లు, 2024-25లో 11,919 యూనిట్లు, 2025-26 లో 8,281 యూనిట్లు మంజూరయ్యాయి. రాష్ట్రం మొత్తంలో 1,750 మంది రైతులు లబ్ధిపొందగా, ప్రకాశం జిల్లాలో 87 మంది రైతులు లబ్ధి పొందారని కేంద్ర మంత్రి తెలియజేశారు.



వేలం నిర్వహిస్తున్న దృశ్యం

524 బేళ్లు తిరస్కరణ

ప్రజాశక్తి-కొండపి

స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో 524 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని నేతివారిపాలెం, రామచంద్రాపురం, కట్టవారిపాలెం, నర్సింగోల్ గ్రామానికి చెందిన రైతులు 1397 బేళ్లను వేలానికి తీసుకొని వచ్చారు అందులో 873 బేళ్లు కొనుగోలయ్యాయి. వివిధ కారణాలతో 524 బేళ్లను తిరస్కరించారు.

చోరీ కేసుల్లో అంతర్రాష్ట్ర నిందితురాలు అరెస్టు

- రూ.15 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్ వెల్లడి



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాలో పలుచోట్ల బస్టాండ్‌లలో దృష్టి మరల్చి దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని ఇంకొల్లు పోలీసులు అరెస్టు చేసి, ఆమె నుంచి రూ.15 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అరెస్టుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. నెల్లూరు జిల్లా, కావలి పట్టణం, వైకుంఠపురానికి చెందిన కావటి లలిత అలియాస్ లిల్లీ, అలియాస్ గండికోట పద్మ ఇటీవల కాలంలో జిల్లాలోని బస్టాండ్‌లలో మహిళా ప్రయాణికులను దష్టి మరల్చి, వారి లగేజీలలో దాచుకున్న పర్సులు, బంగారు ఆభరణాలను చోరీ చేస్తూ వచ్చింది. జిల్లాలో ఈ తరహా దొంగిలించే కేసులు ఎక్కువ అవ్వడంతో వాటిని ఛేదించేందుకు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎమ్.డి.మొయిన్ పర్యవేక్షణలో, ఇంకొల్లు సీఐ వై.వి.రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐ జి. సురేష్, పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వీరు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, సీసీ కెమెరాల సమాచారం ఆధారంగా జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర నిందితురాలిని మంగళవారం ఇంకొల్లు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో అరెస్టు చేశారు. ఆమెను విచారించగా జిల్లాలోని ఇంకొల్లు, అద్దంకి, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట 1 టౌన్, కాకినాడ జిల్లాలోని తుని పోలీస్‌స్టేషన్‌ల పరిదిలలో ఇటీవల దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించింది. మొత్తం 5 కేసులలో రూ.15 లక్షల విలువైన 136 గ్రాముల బంగారు ఆభరణాలను ఆమె నుండి స్వాధీనం చేసుకున్నారు.

నిందితురాలు పగటిపూట బస్టాండ్లు, ఇతర రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు మరియు వ్యాపార సముదాయాలలో, మహిళల వద్ద ఉన్న సంచులను గమనిస్తూ ఉంటుంది. పర్సులు, సంచులలో విలువైన వస్తువులను దాచుకున్న వారిని లక్ష్యంగా చేసుకొని వారి దష్టి మరల్చి చాకచక్యంగా వాటిని దొంగిలించి ఎవరికి అనుమానం రాకుండా ప్రశాంతంగా ఆ ప్రదేశం నుండి బయటకు వస్తుంది. నిందితురాలిపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో బ్యాగ్ లిఫ్టింగ్ కేసులు ఉన్నాయి. గుంటూరు, కష్ణ, విజయవాడ సిటీ, పశ్చిమ గోదావరి, ఎస్.పీ.ఎస్.ఆర్ నెల్లూరు, కర్నూలు, తిరుపతి, ప్రకాశం, వైస్సార్ కడప ఇతర పలు జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లాలో నేరాలకు పాల్పడింది. చివరిసారిగా 2020 సంవత్సరంలో వరంగల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమెపై గతంలో 17 కేసులున్నాయి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 14, తెలంగాణ రాష్ట్రంలో 3 కేసులున్నాయి.

బ్యాగ్ లిఫ్టింగ్ కేసులను సమర్థవంతంగా ఛేదించి ముద్దాయిని అరెస్ట్ చేసి, దొంగిలించిన రూ.15 లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాదీనం చెయ్యడంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఇంకొల్లు సిఐ వై.వి.రమణయ్య, ఎస్ఐ జి.సురేష్, హెడ్ కానిస్టేబుల్ లు బి.అచ్చయ్య, జి.ప్రసాద్, కానిస్టేబుళ్లు సి.హెచ్ రత్నరాజు, ఎ. రామిరెడ్డి, బి. బాలచంద్ర, మహిళా కానిస్టేబుల్ ఆర్.నాగలక్ష్మిలను ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ప్రత్యేకంగా అభినందించి క్యాష్ రివార్డులను అందజేశారు.

సమావేశంలో చీరాల డీఎస్పీ ఎమ్.డి. మొయిన్, ఇంకొల్లు సీఐ వై.వి. రమణయ్య, ఇంకొల్లు ఎస్ఐ జి. సురేష్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న సిబ్బంది

బసవాపురంలో పారిశుధ్య కార్యక్రమాలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని బసవాపురంలో మంగళవారం పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టారు. బసవాపురంలో ఇద్దరికి డెంగీ, పలువురికి జ్వరాలు అనే శీర్షిక సోమవారం ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. వైద్యాధికారులు, మండల పరిషత్ బృందం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఇంటింటికీ వైద్య సిబ్బంది సర్వే నిర్వహించారు. మురికి గుంటలలో ఇళ్లల్లో నిల్వ ఉన్న నీరును తొలగించారు. వీధులలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు. డ్రమ్ములలో ఎబెట్ ద్రావణాన్ని పిచికారీ చేయించారు. గ్రామస్తులకు వైద్య సిబ్బంది జ్వరాలు వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా ఎస్‌యుఓ జి.కృష్ణ, ఈఓఆర్డి శ్రీదేవి, హెల్త్ సూపర్వైజర్ టి.ప్రతాపరెడ్డి, సిహెచ్ఓ ఎం.మేరీ ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి పిచ్చయ్య బాబు, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న నాయకులు

పెంచలయ్య హంతకులను కఠినంగా శిక్షించాలి

ఐద్వా ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నివాళి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రజానాట్యమండలి కళాకారుడు కె.పెంచలయ్యను గంజాయి మాఫియా దారుణంగా హత్య చేసిన ఘటనపై ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. గంజాయి మాఫియాకు వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన పెంచిన యువకుడిని అమానుషంగా హతమార్చడాన్ని ఐద్వా నాయకులు మంగళవారం ఖండించారు. హంతకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒంగోలు చైతన్య కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల నివాళి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, నగర కార్యదర్శి జి. ఆదిలక్ష్మి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మత్తుమందుల వినియోగం, వ్యాపారం ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. పట్టణాల్లోనే కాకుండా విద్యాసంస్థలు, కొంత మంది బాలుర వసతి గహాల్లో కూడా గంజాయి విక్రయాలు, వినియోగం నిత్యకత్యంగా మారిపోయాయని ఆరోపించారు. మద్యం షాపులు, బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నడుస్తుండటం ద్వారా మత్తు సంస్కతికి ప్రభుత్వం ప్రత్యక్ష సహకారం అందిస్తోందని వ్యాఖ్యానించారు. గంజాయి మాఫియా కార్యకలాపాలు రాజకీయ పార్టీల అండదండలతో విస్తరిస్తూ, వారిని అడ్డుకునే సామాజిక కార్యకర్తలపై దాడులు జరుపుతున్నాయని అన్నారు. ఈ అక్రమ వ్యాపారస్తులు అనాథ పిల్లలు, పేద వర్గాల యువతను పావులుగా వాడుకుంటూ ఆదాయ వనరులను పెంచుకుంటున్నారని ఆరోపించారు. పెంచలయ్య కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

సీఐటీయూ జిల్లా నాయకుడు జి. రమేష్ మాట్లాడుతూ గంజాయి మాఫియా నిర్మూలన కోసం సమిష్టిగా కషి చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు కె. రాజేశ్వరి, డి. తిరుపతమ్మ, కె. నాగమణి, పి. అనిత, సీఐటీయూ నాయకులు దారా వెంకటేశ్వర్లు, స్థానికులు పాల్గొన్నారు.


అరకొరగా పోస్టులు మంజూరు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

విద్యార్థుల విద్యకుంటు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎడ్యుకేషనల్ ఇన్‌స్ట్రక్టర్స్ పోస్టులు అరకొరగా ఉన్నాయని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎర్రయ్య అన్నారు. మంగళవారం కొనకనమిట్ల మండల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగిరెడ్డిపల్లి మర్రిపాలెం, వద్ది మడుగు, తువ్వపాడు, చినారికట్ల, గొట్లగట్టు, నాగంపల్లి ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీగా ఉన్న పోస్టులు మరియు 2025 జూన్‌లో జరిగిన బదిలలో రిలీవర్ లేక ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులకు వారు రిలీవ్ అయ్యే విధంగా పోస్టులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు కొండలరావు, జిల్లా కార్యదర్శి నక్కల నారాయణ, జిల్లాఉపాధ్యక్షులు ఆర్.దేశనాయక్ తదితరులు పాల్గొన్నారు.

దమ్ము వెంకటేశ్వర్లుకు మాతృవియోగం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు



నివాళులర్పిస్తున్న నాయకులు

మండలంలోని కిష్టంపల్లి గ్రామానికి చెందిన దమ్ము వెంకటేశ్వర్లు తల్లి దమ్ము చెన్నమ్మ (80) వయోభారంతో మృతి చెందారు. ఆమె పార్థివదేహానికి సిపిఎం ప్రాంతీయ కమిటీ కన్వీనర్ బడుగు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పావళ్ల మహేష్, వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రాయల మాలకొండయ్యలు పూలమాలలు వేసి.. నివాళులర్పించారు. ఈ సందర్భంగా బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల్లో కలిసి వచ్చిన ఉద్యమ శ్రేయోభిలాషి దమ్ము వెంకటేశ్వర్లు తల్లి మరణం బాధాకరమన్నారు. దమ్ము వెంకటేశ్వర్లు పెద్ద చెర్లోపల్లి మండలంలోని పెదయిర్లపాడులో ఒక ప్రైవేట్ పాఠశాలలను నడుపుతూ ఉండేవారని, ఈ క్రమంలో ఉద్యమాల పట్ల సానుకూలంగా స్పందించే వారిని పెదచెర్లోపల్లి సిపిఎం శాఖలో సభ్యులుగా కొనసాగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రసాదు, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

మందుబాబుల అడ్డాగా కాల్వకట్టలు

ప్రజాశక్తి - ఇంకొల్లు

స్థానిక పర్చూరు రోడ్డు నుంచి పావులూరు వెళ్లే ఎన్ఎస్పీ కాలువ కట్ట, కాటం కుంట, మర్లకుంట, పావులూరు రావిచెట్టు డొంక, పాత ఇడుపులపాడు డొంక, పర్చూరు రోడ్డు నుంచి హనుమోజుపాలెం రోడ్డుకు వెళ్లే ఎన్ఎస్పీ కాల్వకట్ట గట్లు, పొలాల్లో చెట్ల కింద కుంటలు, చెరువు కట్టలపై, పొలం పోయే డొంక రోడ్లు, హనుమ జపాలెం నుంచి గొల్లపాలెం కాలువ చెట్ల కింద, ఇంకొల్లు నాగులు చెరువు కట్ట, గంగవరం రోడ్లో కాల్వకట్ట, కొనికి రోడ్లు కాల్వ కట్టలు, కుంటలు ఇలా చెప్పుకుంటూ పోతే పలు గ్రామాల్లో ప్రతిరోజు నిత్యం మద్యం పట్టపగలే మద్యం తాగుతూ కనిపిస్తున్నారు. అలానే మద్యం తాగుతున్నారు. తినుబండారాల తిని ప్లాస్టిక్ గ్లాసులు, డబ్బాలు పొలాల్లో విసిరేస్తున్నారు. అవి నీటి గాలికి వెళ్లి ప్రవాహానికి సైపన్ల వద్ద అడ్డు పడుతున్నాయి. రైతులు, వ్యవసాయ కూలీలు, సంచరిస్తున్న బహిరంగంగానే మద్యం తాగుతూ కదలకుండా అలానే కూర్చుంటున్నారు. మహిళలు పొలం పోవాలన్న



ఎన్ఎస్పి కాలువపై పగలే మద్యం తాగుతున్న యువకులు

వంటరిగా పోలేని పరిస్థితి. ప్రభుత్వాలు మారినా నిబంధనలు మారడం లేదు. గత ప్రభుత్వంలో ఊరు బయట మద్యం షాపులు ఉన్నప్పటికీ వారికి అక్కడ తాగేందుకు అనుమతి లేదు. దీంతో గత ప్రభుత్వంలో కూడా గ్రామాల్లోని పలు ప్రాంతాల్లో యువత మద్యం యదేచ్ఛగా తాగారు. ప్రస్తుత ప్రభుత్వంలో మద్యం పాలసీ లాటరీ పద్ధతికి మార్చారు. దుకాణాలు గ్రామాల్లోకి వచ్చా యి. దుకాణాలు లేని గ్రామాల్లో బెల్ట్ షాపులు ఎక్కువ య్యాయి. ఇటీవల ప్రభుత్వం పర్మిట్ రూములు మంజూరు చేసింది. మద్యం ప్రియులు యదేచ్ఛగా గ్రామాల్లో వివిధ బహిరంగ ప్రదేశాల్లో పట్టపగలే తాగేస్తున్నారు. పర్మిట్ రూంలున్నా కాల్వ కట్టలపైకి, కుంట కట్టలపైకి, పలు చెట్ల కింద, విశాల ఆవరణాల్లో బహిరంగంగా తాగుతున్నారు. తాగిన మద్యం సీసాలు ఎక్కడబడితే అక్కడ కాల్వ కట్టలపై రోడ్ల వెంట పడేస్తున్నారు. పగిలిన సీసాల గాజు ముక్కలు రోడ్డుపై నడివాళ్లకు ప్రమాదకరంగా మారింది. ఇంత జరుగుతున్న ఎక్సైజ్ పోలీసులు బహిరంగ మద్యపానం నిషేదంపై దృష్టి పెట్టడం లేదు. మద్యం సిండికేట్ల నుండి ఇచ్చే మామూళ్లతో సరిపెట్టుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. అప్పుడప్పుడు డ్రోన్లతో బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడేమి జరుగుతుందో గుర్తించే పని చేస్తున్నప్పటికీ అవి నామ మాత్రం కావడంతో మందుబాబులు లెక్క చేయడం లేదు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో మద్య పానం, సీసాలు పగలగొట్టడంపై దృష్టి సారించి నివారించాలని రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు కోరుతున్నారు.

వ్యవసాయానికి జీవం పోసిన బావులు

నేడు ఆలనాపాలనా లేక శిథిలావస్థకు..

ప్రజాశక్తి - పంగులూరు

వ్యవసాయ రంగానికి జీవం పోసిన ఒకప్పటి బావులు నేడు ఆలనా పాలనా లేక శిథిలావస్థకు చేరాయి. వాటి గురించి పట్టించుకునే నాథుడే లేడు. భావితరాలకు వాటి ప్రాధాన్యత తెలియకుండా పోతుంది. వ్యవసాయంలో విద్యుత్తు ప్రభావం రాకముందు బావులు ప్రధాన పాత్ర పోషించాయి. ప్రతి బావి కింద ఐదు నుండి 10 ఎకరాల వరకు రైతులు సాగుచేసి పంటలు పండించేవాళ్లు. నేడు బావుల వ్యవసాయం అంతరించిపోయింది. బోర్లు, విద్యుత్ మోటార్లు రంగంలోకి రావటంతో వాటికి ప్రాధాన్యత లేకుండా పోయింది. దీంతో బావులు శిథిలావస్థకు వెళ్లాయి. అలాంటి వాటిలో పంగులూరులోని మోట బావి (బాచిన బుచ్చయ్య ది), వెంకన్న బావి (రాయిని వారిది), ఈత బావి (బాచిన తాతయ్య, నడ్డివారి) బావులు ప్రధానమైనవి. మోట బావి పంగులూరు నుండి తూర్పు కొప్పెరపాడు వెళ్లే రోడ్లో గ్రామాన్ని ఆనుకొని ఉంది. ఈ బావి ద్వారా 5 ఎకరాల వరకు సాగు చేసేవాళ్లు. ఈ బావిలో మోటు వేసి, మోటు నిండా నీళ్లతో నింపి, ఎద్దులతో పైకి లాగించేవారు. మోట బయటికి వచ్చిన తర్వాత అందులోని నీటిని కాలువలో పోసి, ఆ కాలువలో నీటితో పొలాలు తడిపేవారు. ఈ విధంగా కష్టపడి ముగ్గురు, నలుగురు ఉండి పొలాలు తడిపేవారు. దీని ద్వారా వేరు శెనగ, జొన్న, కంది, సజ్జ మొదలైన పంటలు సాగు చేసేవారు. ఈ బావి మొత్తం రాతి కట్టుబడితో కట్టారు. బావిలోకి దిగేందుకు మెట్లు నిర్మించారు. 45 అడుగుల లోతులో నిర్మించిన ఈ బావిలో ఎప్పుడు ఊట నీరు ఉండేది. 120ఏళ్ల క్రితం ఈ బావి నిర్మించినట్లు పెద్దలు చెబుతున్నారు. గ్రామానికి దక్షిణ పొలాన ఉన్న వెంకన్న బావి వ్యవసాయానికే కాకుండా తాగునీటికి ఎంతగానో



శిథిలావస్థలో చెట్ల మధ్యలో ఉన్న మోటు బావి

ఉపయోగపడేదని గ్రామ పెద్దలు 'ప్రజాశక్తి'కి చెప్పారు. ఈ బావిలో నీరు ఈ రోజుల్లో ఫ్రిజ్లో దాచిన నీటి కన్నా ఇంకా చల్లగా ఉండేవని, ఈ నీటిని తాగితే ఎంత ఎండలో పనిచేసిన వేడి చేసేది కాదని పెద్దలు దోప్పలపూడి కోటయ్య, ముప్పనేని కోటయ్య, బాచిన నాగేశ్వరరావు (కాపు) చెప్పారు. ఈ బావి నీటితో 7 ఎకరాలపైగా సాగుకు చేసేవాళ్లని అన్నారు. బాచిన తాతయ్య (నడ్డివారి)కి చెందిన ఈత బావి వ్యవసాయానికి ఉపయోగపడిందని అన్నారు. ఈ బావిలో ఆ కాలంలో యువకులంతా ఈత వేసేవారని, ఈత నేర్చుకోవడానికి, ఈత కొట్టటానికి ఈ బావి అనుకూలంగా ఉండటంతో ఈ బావికి తామంతా కలిసి ఈత బావి అని పేరు పెట్టామని చెప్పారు. కాలక్రమంలో ఈ బావుల ప్రభావం తగ్గిపోవడంతో మోటు భావి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. బావి చుట్టూ సుబాబుల్ మొక్కలు, పిచ్చి మొక్కలతో నిండిపోయింది. బావిలో నీరంతా పచ్చగా, రకరకాల పురుగులతో నిండిపోయింది. ఆకులు, అలములతో నిండిపోయింది. ఆ బావిలో నీరు ఎందుకు పనికి రాకుండా పోయింది. ఆ బావి శిథిలావస్థకు చేరింది. దాన్ని పట్టించుకునే నాథుడే లేరు. మిగతా బావులు పరిస్థితి కూడా అలాగే ఉంది. నాడు ప్రజలకు పట్టెడన్నం పెట్టిన బావులు నేడు నిరాదరణకు గురై, శిథిలావస్థకు చేరుకోవటం బాధాకరమైన విషయం.

కౌశల్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - పంగులూరు

జిల్లా స్థాయిలో నిర్వహించిన కౌశల్ పోటీల్లో మండలంలోని కొండ మంజులూరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి పి అంకమ్మ పోస్టర్ ప్రజెంటేషన్ విభాగంలో జిల్లా ప్రథమ స్థానాన్ని పొందారు. ఈనెల 27న నిర్వహించే రాష్ట్ర స్థాయి కౌశల్ పోటీలకు అర్హత సాధించాడు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని వై వర్షశ్రీ క్విజ్లో ద్వితీయ స్థానం సాధించింది. 9వ తరగతి చదువుతున్న విద్యార్థి పి ఈమల మణికంఠ పోస్టర్ ప్రజెంటేషన్లో ద్వితీయ స్థానం సాధించారు. విద్యార్థులను సైన్స్ ఉపాధ్యాయులు ఎ శ్రీనివాసరావు, పి కాలేషావళి, పి చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయులు ఎస్కె అబ్దుల్ సమద్ను పాఠశాల హెచ్ఎం ఇమ్మడిశెట్టి అనిత, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.




పీ ఈమల మణికంఠ



పి అంకమ్మ



వై వర్షశ్రీ



చెక్కు అందజేస్తున్న మంత్రి సత్యప్రసాద్

పేదల వైద్యానికి భరోసా సిఎంఆర్ఎఫ్

ప్రజాశక్తి - రేపల్లె

రాష్ట్రంలో పేద, మధ్య తరగతికి చెందిన వారెవరూ వైద్యం కోసం అప్పుల పాలు కాకూడదన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. పేదలకు ఆరోగ్య పరిరక్షణ, సీఎంఆర్ఎఫ్ నుంచి తక్షణమే ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు ఈ సంక్షేమ పథకానికి అత్యంత ప్రాధాన్యాన్నిస్తూ చెక్కులు, ఎల్ఓసీల పంపిణీలో ఎటువంటి జాప్యంలే కుండా అత్యంత పారదర్శకంగా జరుగుతుందని అన్నారు. సిఎం ఆలోచన క్షేత్రస్థాయి ఆచరణలో సత్ఫలితాలు ఇస్తోందని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికి 877 మందికి ఈపాటికే రూ.9,11,08743 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేసినట్లు తెలిపారు.



సరుకులు అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

నిత్యావసర సరుకులు అందజేత

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రొటేరియన్ పసుపులేటి ఆంజనేయులు మనుమరాలు యస్విత పుట్టినరోజు సందర్భంగా ఆంజనేయులు సౌజన్యంతో సింగరకొండ శ్రీ రామ వృద్ధుల ఆశ్రమానికి అవసరమైన నిత్యావసర సరకులు నిర్వాహకులకు అందచేశారు. కేక్ కట్ చేసి చిరంజీవి యశ్వితకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు బాచిన పూర్ణచంద్రరావు, కార్యదర్శి అలహరి హరిప్రసాద్, చప్పిడి వీరయ్య, సందిరెడ్డి శ్రీనివాసరావు, పసుపులేటి ఆంజనేయులు, అంజాద్ భాషా, వెంకట రామయ్య, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ బుజ్జిబాబు

ఎయిడ్స్‌పై అవగాహన అవసరం

ప్రజాశక్తి - రేపల్లె

ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు ఆహ్వాన కలిగి ఉండాలని రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ ఎం బుజ్జిబాబు అన్నారు. పట్టణంలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎబిఎన్ కళాశాల నుండి తాలూకా సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సురక్షత పద్ధతులు పాటించాలని చెప్పారు. వివక్ష లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష, అసమానతలు విడనాడాలని అన్నారు. హెచ్ఐవితో జీవిస్తున్న వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు. బాధితులకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. యువత అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత జీవన విధానాలు పాటించాలని సూచించారు.



భౌతికాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్ఐ జివి చౌదరి

స్వీపర్ మృతికి నివాళి

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక పోలీసు స్టేషన్లో స్వీపర్‌గా పనిచేస్తున్న రావూరు శ్రీను ఆకస్మిక మృతి పట్ల ఎస్ఐ జివి చౌదరి సంతాపం తెలిపారు. మృతుడు శ్రీను భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. శ్రీను కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలిపారు. మృతుని ఆర్థిక పరిస్థితి సరిగా లేని కారణంగా అంత్యక్రియల తక్షణ ఖర్చులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయన వెంట ట్రైనీ ఎస్ఐ పి గోపి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

తాత్కాలిక ఉపాధ్యాయ పోస్టులు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని గన్నవరం జెడ్పి ఉన్నత పాఠశాల బయోలాజికల్ సైన్స్ అసిస్టెంట్, పూసపాడు జెడ్పి ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్, బయోలాజికల్ సైన్స్, పోలూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల బయోలాజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్, ఫిజికల్ సైన్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంఇఒ సిహెచ్ గోపి తెలిపారు. ఆ పోస్టులకు తాత్కాలిక నియామక పద్ధతిలో అకడమిక్ ఇన్స్‌స్ట్రక్టర్ నియామకానికి రాబోయే ఐదు నెలల కాలానికి అర్హత కలిగిన అభ్యర్థులు దాఖాస్తూ చేసుకోవాలని కోరారు. 2025 డిసెంబర్ 5లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ద్వారా ఎంపిక జరుగుతుందని తెలిపారు ఎంపికైన అభ్యర్థులకు ఐదు నెలల కాలానికి నెలకు రూ.12,500 గౌరవ వేతనం అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న అర్హులైన అభ్యర్థులు డిశంబర్ 5లోపు దరఖాస్తులను తమ కార్యాలయంలో అందజేయాలని కోరారు. వివరాలకు 99080 80789 నంబరులో సంప్రదించాలని కోరారు.

అద్దంకి : మండలంలోని ఉన్నత పాఠశాల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియామకానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల 05లోపు ఎంఇఒ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలని డి గంగాధరరావు, కెవి శ్రీనివాసరావు తెలిపారు. అర్హులైన నిరుద్యోగులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పర్చూరు : మండలంలోని ఉప్పుటూరు జడ్పీ స్కూల్లో స్కూల్ అసిస్టెంట్, సోషల్ స్టడీస్ తాత్కాలిక పోస్టుకు ఈనెల 5లోపు తమ కార్యా,లయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ శివ కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఎంపికైన అభ్యర్థి ఐదు నెలల పాటు తాత్కాలిక పద్ధతిన పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. 2025 డిసెంబర్ 8నుండి 2026 మే 07 వరకు పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుక్కల స్వైరవిహారంతో ప్రజలు బెంబేలు

- కుక్కల సంతాన నిరోధానికి రూ.లక్షల ఖర్చు
- నిరుపయోగంగా శస్త్రచికిత్స కేంద్రం
- రోజు రోజుకు పెరుగుతున్న కుక్కకాటు బాధితులు

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలో వీధి కుక్కలు బెడద నిర్మూలించేందుకు రూ.లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరడం లేదు. రోజు రోజుకీ కుక్కల బెడద పెరిగిపోతోంది. ఏ వీధిలో చూసినా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో ప్రజలు బెంబేలు ఎత్తితున్నారు. కుక్క కాటుకు గురై సూది మందు కోసం ఏరియా వైద్యశాల్లో రోజురోజుకు పెరుగిపోతున్నారు. చీకటి పడితే కుక్కలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. కుక్కలను నిర్మించేందుకు చేపట్టిన చర్యలు నామమాత్రంగానే ముగిశాయి. కుక్కలను నిర్మూలించడంలో అధికారులు పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో కుక్కలను నిర్మించేందుకు కుక్కలకు సంతాన ఉత్పత్తి కలగకుండా శస్త్ర చికిత్సలు చేసేందుకు పురపాలక సంఘం ప్రత్యేక చర్యలు చేపట్టినప్పటికీ అవి అమలుకు నోచుకోలేదు. 4వ వార్డు హిందూ స్మశాన వాటిక వద్ద కుక్కల సంతనోత్పత్తి శస్త్ర చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఆడ, మగ కుక్కలకు సంతనోత్పత్తి నియంత్రించి, కుక్కకాటు గురైతే రాబిస్ వ్యాధి మనుషులకు సోకకుండా కుక్కకు వ్యాక్సిన్ వేసి ఐదు రోజులు పాటు వాటిని సంరక్షించే ప్రక్రియ పురపాలక సంఘం చేపట్టింది. ఒక్కొక్క కుక్కకు రూ.1500 ఖర్చు పెడుతోంది. హర్యానాకు చెందిన స్నేహ యానిమల్స్ వెల్ఫేర్ సొసైటీతో పురపాలక సంఘం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. వెయ్యి కుక్కలకు శస్త్ర చికిత్స, వ్యాక్సిన్లు వేసి, అవి కరిచినా మనుషులకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆ ఒప్పందంలో పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 16న మొదలైన ఈ ప్రక్రియ ఏప్రిల్ 19 వరకు కొనసాగింది. మార్చి 16 నుండి 22 వరకు 200 కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించారు. దీనికి రూ.2.94 లక్షలు సొసైటీకి చెల్లించారు. తిరిగి మార్చి 28 నుండి ఏప్రిల్ 2 వరకు 200 కుక్కలకు, ఏప్రిల్ 4 నుండి 9 వరకు మరో 200 కుక్కలు, 9 నుండి 19 వరకు 200 కుక్కలకు శస్త్ర చికిత్సలు నిర్వహించి వ్యాక్సిన్లు వేసి వాటిని ఎక్కడ నుండి తెచ్చారో అక్కడ వదిలేశారు. శస్త్ర చికిత్సలు చేసిన 800 కుక్కలకు గాను 200 కుక్కలకు మాత్రమే పురపాలక సంఘం సొసైటీకి బిల్లు చెల్లించింది. ఇంకా 600 కుక్కలకు సంబంధించి శస్త్ర చికిత్సలు నిర్వహించిన ఖర్చు రూ.8.82 లక్షలు సొసైటీకి చెల్లించాల్సి ఉంది. ఆ డబ్బులు చెల్లిస్తేనే తిరిగి మళ్లీ కుక్కలను పట్టుకొచ్చి శస్త్ర చికిత్సలు నిర్వహించి వ్యాక్సిన్ వేస్తామని సొసైటీ మొండికేసుకొని కూర్చుంది. దీంతో కుక్కలు పట్టేవాళ్లు రాకపోవడంతో పట్టణంలో కుక్కల సంఖ్య పెరుగుతూనే ఉంది. పట్టణంలో కుక్కలను సమూలంగా నిర్మూలించేందుకు చేపట్టిన చర్యలు అర్ధంతరంగా నిలిచిపోవడంతో కుక్కల సంఖ్య పెరిగి అనేక ప్రాంతాల్లో ప్రజలు భయభ్రాంతులను చేస్తున్నాయి. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే పట్టణంలో ప్రజల కంటే కుక్కల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ప్రజలు విమర్శిస్తున్నారు. కుక్కల నుండి ప్రజలను కాపాడేందుకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా కుక్కలకు వ్యాక్సిన్ వేయించడంతోపాటు శాస్త్ర చికిత్సలు నిర్వహించి కుక్కల సంతాన ఉత్పత్తి నిర్మూలించి కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా సంతాన నియంత్రణ శస్త్ర చికిత్స కేంద్రం

కుక్కల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్న సుప్రీంకోర్టు

కుక్కల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి కుక్కల కోసం బందెల దొడ్డి వంటివి ఏర్పాటు చేసి పట్టణంలోని కుక్కలను ఒక చోటకు చేర్చి వాటికి ఆహారం, నీరు అందించి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత పురపాలక సంఘాలు, పంచాయతీలు చేపట్టాలని సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు జారీ చేసింది. పట్టణంలో సుప్రీంకోర్టు ఆదేశాలు అమలైతే కుక్కల నుండి ప్రజలను రక్షించే అవకాశాలు ఏర్పడతాయి. దీనిపై పురపాలక సంఘం ఏ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందో ఇప్పటివరకు ప్రకటించలేదు. పట్టణంలో కుక్కలు లేకుండా చేసేందుకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు ఏ మేరకు అమలు చేస్తుందో వేచి చూడాలి.


బాపట్ల పట్టణ వీధుల్లో కుక్కలు



ఎన్‌సిసి సర్టిఫికేట్లు ఇస్తున్న హెచ్‌ఎం రామకోటేశ్వరరావు

ఎన్‌సిసి సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి - బట్టిప్రోలు

స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాల్లో ఎన్‌సిసి శిక్షణ పొందిన 23 మంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు కావడంతో ఎన్‌సిసి ఎ ధ్రువీకరణ పత్రాలు మంగళవారం అందజేశారు. 10ఎ బెటాలియన్ బాలికల విభాగంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాఠశాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్‌సిసి ఆఫీసర్ కెవిఎల్ పార్వతి, హెచ్‌ఎం రామకోటేశ్వరరావు, కరస్పాండెంట్ మల్లికార్జున రావు చేతుల మీదగా అందించారు.



ఆర్డీఓ అడ్డుకున్న ఇసుక అక్రమ రవాణా ట్రాక్టర్

ఇసుక అక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - చీరాల

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఒ చంద్రశేఖర్ నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి ఇసుక రవాణా చేస్తే అడ్డుకునేందుకు రెవెన్యూ, పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. కొత్తపేటలోని మన్నం అపార్ట్‌మెంట్ సమీపంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టరును ఆర్‌డీఒ స్వయంగా తనిఖీ చేసి పట్టుకున్నారు. ట్రాక్టరును చట్టపరమైన చర్యలకు వేటపాలెం పోలీసులకు అప్పగించారు. ఇసుక రవాణాను ఏ మాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు.


మాట్లాడుతున్న ఎంఇఒ కోటేశ్వరరావు

అర్ధమయ్యే రీతిలో బోధించాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఉపాధ్యాయులు విద్యార్థుల స్థాయికి తగ్గట్లు అర్ధమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధించాలని ఎంఈఓ శివ కోటేశ్వరరావు సూచించారు. మండలంలోని నూతలపాడు యూపీ పాఠశాల్లో మండల అకాడమిక్ ఫోరం సభ్యుల తరగతి గదులు పాఠ్యాంశ బోధన పరిశీలించారు. పాఠ్యాంశాలు ఎంతవరకు అవగాహన కలిగి ఉన్నారని తెలుసుకున్నారు. బాల, బాలికల సామర్థ్యాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంఈఓ 2 వెంకట్రామయ్య, అక్కడ మిక్ ఫోరం సభ్యులు, పాఠశాల హెచ్‌ఎం పాల్గొన్నారు.

4న ప్రజాఫిర్యాదుల వేదిక

ప్రజాశక్తి - కొల్లూరు

ఈ నెల 4న స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు శాసన సభ్యులు నక్కా ఆనందబాబు హాజరవుతారని ఎంపిడిఒ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి ప్రజలు హాజరయ్యేట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల అధికారులు హాజరుకావాలని కోరారు. తక్షణం పరిష్కారమయ్యే సమస్యలు పరిష్కరిస్తారని, ఇతర సమస్యలను విచారించి పరిష్కరిస్తారని తెలిపారు.


పరీక్షను పర్యవేక్షిస్తున్న అధికారులు

వర్క్‌ఫ్రం హోం ఉద్యోగాలు

ప్రజాశక్తి - బాపట్ల

రాష్ట్రంలో విద్యావంతులైన నిరుద్యోగ యువతకు వర్క్‌ఫ్రం హెూం ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కౌశలం సర్వే నిర్వహిస్తోందని జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి, డిడిఒ విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని తూర్పు బాపట్ల సచివాలయంలో ఈనెల 2 నుండి ఆన్‌లైన్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలను మంగళవారం ఆమె పరిశీలించారు. పరీక్ష విజయవంతంగా పూర్తి చేసిన ఆసోది రవీంద్ర భారతిని అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి బాబురావు, డిప్యూటీ ఎంపిడిఒ రామకృష్ణ, జిఎస్‌డబ్ల్యుఎస్ అధికారి పల్నాటి శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి రవికృష్ణ పాల్గొన్నారు.

మట్టి తోలకానికి అనుమతివ్వాలి

ప్రజాశక్తి -బల్లికురవ

మైనింగ్ నుండి మట్టి, కంకర, సీనరీ వసూలు హక్కులు సొంతం చేసుకున్న ఎఎంఆర్ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు తమ నిత్యవసరాల్లో భాగంగా తరలించుకునే మట్టికి అనుమతి ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. మండల కేంద్రమైన బల్లికురవలో మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లను ఎఎంఆర్ సిబ్బంది ఆపడం పట్ల పలు గ్రామాలకు చెందిన ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈ విధమైన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి గ్రామీణ ప్రజలకు, వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

పర్చూరు నియోజకవర్గంలోని 63మంది లబ్దిదారులకు రూ.29.58లక్షల విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎంఎల్‌ఎ ఏలూరి సాంబశివరావు తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు.

రైతులకు దడ పుట్టిస్తున్న వర్షాలు

ప్రజాశక్తి - బాపట్ల

చేతికొచ్చిన వరి పంట నోటికి అందుతుందని ఆశలు అన్నదాతల్లో సన్నగిల్లుతున్నాయి. వాతావరణ పరిస్థితులు ఏ క్షణంలో ఎలా మార్పులు జరుగుతాయో స్పష్టత లేని పరిస్థితి నెలకొని ఉంది. దీంతో రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. తుఫాను ప్రభావం జిల్లాలో అంతగా ఉండదని అధికారులు చెబున్నప్పటికీ బంగాళా ఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఎక్కడ తీరాన్ని తాకుతుందో స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొని ఉంది. జిల్లాలో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ ప్రకటిస్తోంది. కోతలకు సిద్ధంగా ఉన్న వరి పైరు వర్షం తాకిడికి గురయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దిత్వా తుఫాన్ హెచ్చరికలకు ముందు వరి కోత యంత్రాలతో వరి కోసి మెరక ప్రాంతాల్లో పోసిన ధాన్యం రాశులను వర్షాలు కురుస్తాయనే ప్రకటనలతో ధాన్యాన్ని బస్తాల్లోకి నింపి ట్రాక్టర్లలో ఇళ్లకు చేర్చుకునే పనిలో రైతులున్నారు. కూలీలతో వరి కోతలు మొదలుపెడితే కోత కోశాక నాలుగైదు రోజులు తర్వాత వరికుప్పలు వేస్తారు. ఈ లోపు వర్షం కురిస్తే చేసిన కష్టమంతా నేలపాలయ్యే ప్రమాదం ఉందని రైతులు చెబుతున్నారు. దీంతో కూలీలతో వరి కోతలు పనులు నిలిపివేశారు. వరి కోత యంత్రాలతో కోసేందుకు చదురు మదురు జల్లులతో ధాన్యం తడిసే అవకాశం ఉందని రైతులు వరి కోత యంత్రాలతో వరి కోసేందుకు సైతం ముందుకు రావడం లేదు. ఇప్పటివరకు తీర ప్రాంతంలో వరికి నష్టం జరిగినప్పటికీ ఆందోళన చెందుతున్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో తుఫాన్ల ప్రభావం రైతాంగాన్ని వెంటాడుతూనే ఉంది. రైతులు అప్రమత్తమై వాతావరణం పూర్తిగా పొడిగా మారిన తర్వాతే వరికోతలు మొదలుపెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.


ధాన్యాన్ని ఇంటికి చేర్చుకుంటున్న రైతులు

దళిత హక్కుల పరిరక్షణే లక్ష్యం : జవహర్

ప్రజాశక్తి - సంతమాగులూరు

దళిత హక్కుల పరిరక్షణే ఎస్‌సి కమిషన్ లక్ష్యమని ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ తెలిపారు. త్రిపురాంతకంలో అధికారిక పర్యటన ముగించుకొని తిరుగు ప్రయాణంలో ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో స్థానిక అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కొద్దిసేపు మాట్లాడారు. సామాజిక చైతన్యంతోనే దళితులకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. తాను టిడిపి నుండి సిఎం చంద్రబాబు సిఫార్సు మేరకు ఎస్సీ కమిషన్ చైర్మన్ అయ్యానని అన్నారు. తాను చైర్మన్ పదవిలో ఉన్నంతవరకు తమ సేవలు పార్టీలకు అతీతంగా చేస్తానని అన్నారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం పార్వతీపురం వంటి ప్రదేశాల్లో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగటం బాధాకరమని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా కుల వివక్షత రూపుమాపటం కష్టతరం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల చైతన్య లోపం వల్లే ఎక్కువగా నష్టపోతున్నారని అన్నారు. దళిత సామాజిక వర్గాల్లో చైతన్యం రావాలని కోరారు. అందరూ సమైక్యంగా తమ హక్కుల సాధన కోసం పోరాడి సాధించుకోవాలని సూచించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దళిత హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. సంతమాగులూరు మండలానికి తొలిసారి విచ్చేసిన ఆయనను స్థానిక తహశీల్దారు కె రవిబాబు, ఎంపిడిఒ గద్దల జ్యోతిర్మయి, ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు, ఎఎంసి చైర్మన్ తేలప్రోలు రమేష్, టిడిపి మండల అధ్యక్షులు చేవూరి వాసురెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు.


జవహర్‌ను సత్కరిస్తున్న అధికారులు

జీడి మామిడిలో నూతన వంగడాలు

అభినందించిన కలెక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి- బాపట్ల జిల్లా

జీడి మామిడిలో నూతన వంగడాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ అన్నారు. జీడిమామిడి పరిశోధన కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. జీడి మామిడి అంటుమొక్కల ఉత్పత్తి నర్సరీని పరిశీలించారు. పరిశోధన కేంద్రాల్లో లాబరేటరీ పరికరాలు, పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. జీడి మామిడి నూతన వంగడాలపై జరుగుతున్న ప్రయోగాలను పరిశీలించారు. జీడి విత్తనాలను పరిశీలించారు. ముంథా తుపాను సమయంలో భారీ వర్షాలకు కూలిన పరిశోధన కేంద్రం ప్రహరీ గోడను పరిశీలించారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది, కూలీలతోనూ ఆయన మాట్లాడారు. జీడి మామిడిలో ఉత్పత్తులు పెరిగేలా ప్రయోగాలను విస్తతం చేయాలని కలెక్టర్ చెప్పారు. బాపట్ల పరిశోధన కేంద్రంలో ఉత్పత్తి చేసే అంటుమొక్కలను శ్రీకాకుళం విజయనగరం, విశాఖపట్నం, అటవీ శాఖ కార్పొరేషన్‌కు పంపుతున్నామని అధికారులు కలెక్టర్ దష్టికి తెచ్చారు. ఒక్కొక్క మొక్క రూ.50కు విక్రయిస్తున్నామని వివరించారు. ఇక్కడ జరుగుతున్న ప్రయోగాల ఫలాలను రాష్ట్రవ్యాప్తంగా అందించాలన్నారు. ఆయన వెంట ఉద్యానవన సీనియర్ శాస్త్రవేత్త, పరిశోధన కేంద్రం అధికారి డాక్టర్ ఉమామహేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.



నర్సరీని పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- ఫ్లోరైడ్ ప్రాంతాలకు సురక్షిత మంచినీరు
- సంక్షేమ హాస్టళ్లను అధికారులు దత్తత తీసుకోవాలి
- అధికారులకు కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కలెక్టర్ ఎ.రాజాబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుండి మండల స్థాయి అధికారులతో పిజిఆర్ఎస్, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మహిళల లైంగిక వేధింపులు, డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణ నిరోధం వంటి అంశాలపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాలు గ్రామ స్థాయికి చేరకపోవడం పట్ల ప్రజలు అసంతప్తిగా ఉంటారని, పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కొండపి, మార్కాపురం, యర్రగొండ పాలెం నియోజక వర్గాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఐవిఆర్ఎస్ సర్వే చేసినప్పుడు ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందడం లేదని ప్రభుత్వానికి సర్వేలు వస్తున్నాయన్నారు. మండలస్థాయి అధికారులు వారంలో మూడు రోజులు ప్రజల్లో పర్యటించాలని, వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. మండల స్థాయి అధికారులు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో సురక్షిత నీరు మాసంగా ప్రకటించామని, ఈ నెల రోజులు జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో తాగునీటి సరఫరాపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పైప్ లైన్, తాగునీటి పథకాల మరమ్మతులు చేపట్టి పూర్తి స్థాయిలో ప్రజలకు సురక్షిత తాగు నీరు అందిస్తున్నామనే భరోసాను ప్రజలకు కల్పించాలన్నారు. ఫ్లోరైడ్ ప్రాంతాల్లో నీటి పరీక్షలు చేపట్టి ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్ర మాలు నిర్వ హించాలన్నారు. మహిళలు, బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టళ్ళను ఒక్కొక్క అధికారి ఒక హాస్టల్ చొప్పున దత్తత తీసుకోవాలని తెలిపారు. ఈ నెల 5న జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్ ను నిర్వహించ డానికి చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్ అండ్ టీచర్స్ మీట్‌కు తల్లిదండ్రులు ఇద్దరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, సిపిఒ సుధాకర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్, డిఎస్ఒ పద్మశ్రీ, ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ విజయ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషాబేగం, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మాణిక్యరావు తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిజిహెచ్‌లో పారిశుధ్యం మెరుగుదల, రోగుల సౌకర్యాలపై ఆయన ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ అద్దయ్య , అడిషనల్ డైరెక్టర్ అనిల్ కుమార్ రెడ్డి లతో కలిసి ఆడిట్ నిర్వహించి ప్రస్తుతం ఏజెన్సీ తీసుకున్న చర్యల పై చర్చించారు. పారిశుధ్య పనుల కోసం ఏజెన్సీ సమకూర్చుకున్న పరికరాలైన ప్రెషర్ పంప్స్, వాక్యూమ్ క్లీనర్లు, డిస్టబిన్స్, లను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరింటెండెంట్ మాట్లాడుతూ మనుషులు కొన్ని చోట్ల శుభ్రం చేయలేని పరిస్థితులు ఉంటాయని వాటి స్థానాల్లో పరికరాలను వాడాలని, ఈ మేరకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని సూచించారు. పారిశుధ్య, సెక్యూరిటీ సిబ్బంది సిబ్బందికి సరిపడిన యూనిఫారమ్, ఇతర అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. వేస్ట్‌ను తరలించే సమయం లో వీల్ చైర్స్, స్ట్రెచర్లు వాడొద్దని సూచించారు. ఇందుకు అవసరమైన ట్రాలీ లను సిద్ధం చేసినట్లు తెలిపారు . మెడికల్ వేస్ట్ వ్యర్థాల నిర్వహణ, పలు విభాగాల్లో పారిశుధ్యం మెరుగు పడాల్సిన అవసరం ఉందని ఈ మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమీక్షలో అడ్మినిస్ట్రేటర్ కె అద్దయ్య, అడిషనల్ డైరెక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి, సిఎస్ ఆర్ఎంఒ డాక్టర్ మాధవీలత పాల్గొన్నారు.



పారిశుధ్య పరికరాలను పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ మాణిక్యరావు

కోర్టు కేసుల విషయంలో

అప్రమత్తంగా ఉండాలి..: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కోర్టు కేసులపై కలెక్టరేట్ సిబ్బంది మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో మంగళవారం ఆయన స్థానిక న్యూ విసి హాల్ లో సమావేశమయ్యారు. కేసులను నిశితంగా పరిశీలించిన తదుపరి వాటికి దస్త్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. భూ సేకరణకు సంబంధించిన కోర్టు కేసులలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కలెక్టరేట్ సెక్షన్స్ లో పనిచేస్తున్న వారంతా చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులను అధ్యయనం చేయాలి, అవగాహన పొందాలని ఆయన పలు సూచనలు చేశారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా దస్త్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ యశ్వంత్, వెబ్ ల్యాండ్ ఇడియం కుమార్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

చెడునడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రకాశం జిల్లా ఇంచార్జ్ ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, పోలీస్ అధికారులు ఒంగోలు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉన్న చెడునడత (షీటర్స్) కలిగిన వ్యక్తులకు మంగళవారం సాయంత్రం డిఎస్పీ ఆఫీస్ వద్ద కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు డిఎస్పీ మాట్లాడుతూ చెడు నడత కలిగిన వ్యక్తులు(షీటర్స్) నేర ప్రవత్తిని వీడనాడి సద్బుద్ధితో జీవించాలన్నారు. సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించే విధంగా వ్యవహారించవద్దని, గత జీవితాన్ని వదలి జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని చెప్పారు. వివాదాలకు దూరంగా ఉండాలని, సమాజంలో గౌరవప్రదంగా జీవించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, చట్టాన్ని అతిక్రమించి దౌర్జన్యాలు పాల్పడినా, వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి గొడవలు, అల్లర్లు మరియు ఇతర నేరాల్లో పాల్గొంటే కనీసం లక్ష రూపాయల వరకు ఆస్తులు జప్తు చేయబడతాయని తెలిపారు. డీఎస్పీ వెంట ఎస్సైలు సాంబశివయ్య, సుబ్రహ్మణ్యం, సిబ్బంది ఉన్నారు.



కౌన్సిలింగ్ ఇస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నేడు 'రైతన్నా మీకోసం..'

- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..
- కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రైతన్నా మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని వీక్షణ సమావేశ మందిరంలో ప్రైమరీ సెక్టార్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఈ నెల 3వ తేదీన ప్రతి రైతు సేవ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి మండలంలోని రైతు సేవా కేంద్రంలో తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, ఉద్యానవన అధికారులు అందరూ హాజరు కావాలన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో రైతుల తరపున ఆదాయం పెరిగే విధంగా కార్యక్రమంలో చర్చించాలన్నారు. రైతులను సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి ఆర్ ఎస్ కె పరిధిలో యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆయన అన్నారు. రైతులను వ్యవసాయం నుండి ఉద్యానవన పంటల సాగుకు మార్చే విధంగా, తద్వారా జిడిపి రేటు పెరగడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

జిల్లాలో వరి కోతలు డిసెంబర్ రెండో వారం నుండి మరింత వేగంగా జరుగుతుందని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ప్రతి రైతు సేవ కేంద్రంలో తేమశాతం నిర్ణయించే పరికరాలు, వరి ధాన్యం నిల్వలకు గోదాములు, ఈ పంట వివరములు, పంట వేసిన రైతుల ఫోన్ నెంబర్లు, మొదలు వివరాలతో ఎక్సెల్ షీట్ వారీగా నమోదు చేయాలని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో శాశ్వత గోదాముల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వరి ధాన్యము నిల్వకు గోనె సంచులను అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన గోనె సంచులను సంబంధించి జిల్లా పౌర సరఫరాల అధికారికి, గ్రామ వ్యవసాయ అధికారులు వివరాలు అందజేయాలని ఆయన అన్నారు. రైస్ మిల్లులలో వరి ధాన్యం నిల్వలకు స్థలం ఎంత ఉంది, రైస్ మిల్లులో తేమశాతం నిర్ణయించే పరికరాల వివరాలు, రైస్ మిల్లులను కస్టోడియన్ అధికారులు తనిఖీ చేసి వివరాల అందజేయాలని ఆయన అన్నారు. దిత్వా తుఫాను తీరం దాటినప్పటికి అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులకు సూచించారు.

పంచాయతీ సెక్టార్ మరియు పురపాలక సంఘ పరిపాలన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఓడిఎఫ్ ప్లస్ నమోదులో ఉండే సాంకేతిక సమస్యలను అధిగమించాలని, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని దీనికి సంబంధించి రెవెన్యూ డివిజన్ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆయన జిల్లా పంచాయతీ అధికారికి సూచనలు చేశారు. స్వామిత్వ సర్వేలో పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. గామపంచాయతీ ఆదాయ వనరులపై జిల్లా పంచాయతీ అధికారిని ఆరా తీశారు. కార్యక్రమంలో ఇంచార్జ్ జిల్లా వ్యవసాయ అధికారి అన్నపూర్ణ, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, సాంఘిక సంక్షేమ అధికారి రాజ్ దెబోరా, జిల్లా పౌర సరఫరాల అధికారి జమీర్ భాష, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, వీక్షణ సమావేశం ద్వారా మండల ప్రత్యేక అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు పాల్గొన్నారు.